100007

Dept. of Public Relations, Hyd.

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

సంపుటి 18 సంచిక 48 • హైదరాబాదు 19 ఫిబ్రవరి, 1965 శుక్రవారం 6 పేజీలు 7 పైసలు • స్థాపితం: 1926 రి. నెం. H 92

మధ్యప్రదేశ్ శాసన సభ్యుల హిందీ ఉన్మాదం

భోపాల్, ఫిబ్రవరి 18

మధ్యప్రదేశ్ శాసన సభలో నేడు సభ్యులకివ్వబడిన కొన్ని అధికార నివేదికలు ఇంగ్లీషులోనున్న కారణముగా ప్రధాన ప్రతిపక్షమైన జనసంఘ సభ్యులు కొందరు వాటిని చింపి, గాలిలోకి ఎగురవేశారని తెలియుచున్నది. వీరిలో ఇద్దరిని ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా ప్రతిపాదించిన తీర్మానముపై నేడు ఒక్కరోజువరకు శాసన సభ నుండి సస్పెండు చేశారు. జనసంఘ సభ్యులు తప్ప మిగిలిన అందరూ ఈ ప్రతిపాదన కనుకూలముగా ఓటుచేశారు.

నెహ్రూ విధానాల ఆచరణ: కామరాజ్ ప్రకటన

రాయపూర్, ఫిబ్రవరి 18

వర్గీయ ప్రధాని నెహ్రూ విధానాలను ప్రస్తుతము కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించటం లేదన్న విమర్శ నిరాధారమైనదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు.

మధ్యప్రదేశ్‌లోనే కాక ఇంకా ఇతర ప్రాంతాలలో కూడా ఇటువంటి విమర్శలు చేయబడుతున్నవని, అలాగే కాంగ్రెసు అధిష్ఠాన వర్గము స్థానిక అసంతృప్తి వర్గము చేస్తున్న ఇటువంటి విమర్శలపై రాష్ట్ర నాయకత్వములో మార్పులు అనుమతించబోదని ఆయన స్పష్టపరిచారు.

రైలుప్రయాణ, రవాణా చార్జీల హెచ్చింపు

ఉక్కు, ఇనుము, సున్నపురాయి, సిమెంటు పెట్రోలియమ్ ఉత్పత్తుల రవాణా రేట్లు పెంపుదల | చిన్న మొత్తం సరుకులపై కనీస చార్జీల హెచ్చింపు | ఆహార ధాన్యాలు, బొగ్గు కిరసనాయిలు మొదలగు-సామాన్యుల నిత్యావసర వస్తువుల మినహాయింపు

'65-66 రైల్వే బడ్జెట్ పార్లమెంటుకు యస్. కె. పాటిల్ సమర్పణ

3వ తరగతి టికెట్లపై 50 కి.మీ. వరకు 1 నుండి 5 పైసలు, దూరప్రయాణాలలో పాసింజర్‌కు 1.70, మేల్‌కు 2 రూ. పెరుగుదల

21 కోట్లు అదనపు ఆదాయం అంచనా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

ప్రస్తుతం తక్కువ రవాణా చార్జీలు కలిగివుండి హెచ్చు మొత్తాలలో రవాణా అవుతున్న కొన్ని భారీ సరుకుల రవాణా చార్జీలు పెంచడానికి, ప్రయాణీకుల చార్జీలుకూడా స్వల్పంగా పెంచడానికి కేంద్ర రైల్వే మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ యివాళ పార్లమెంటుకు సమర్పించిన 1965-66 వ సంవత్సరపు రైల్వే బడ్జెటులో ప్రతిపాదనలు చేశారు.

రైల్వేశాఖ భరించవలసిన అదనపు వ్యయంలో కొంత భాగాన్ని సమకూర్చడానికి పై పెంపుదలు అవసరమైనాయనీ, 1964-65 రైల్వే బడ్జెటులో కేటాయించిన మొత్తంకంటె 18 కోట్ల రూపాయల ఖర్చు పెరిగినదనీ, దాస్ కమిషన్ సిఫార్సుల ఫలితంగా 1964 మే నెలలోనూ, తిరిగి 1965 జనవరిలోనూ కరువుభత్యం పెంచడంవలా, 1964 మే నుంచీ మంజూరు చేసిన విద్యాభత్యం రీత్యనూ ఖర్చు పెరిగినదనీ శ్రీ పాటిల్ పేర్కొన్నారు.

ఈ అదనపు వ్యయం ప్రస్తుత సంవత్సరంలో అరునెలల కాలానికి పెరిగినదని, 1965-66లో పూర్తి 12 నెలలు పై భత్యాలు యివ్వాల్సి వుంటుంది. కాబట్టి రైల్వే నిల్వంది శేషనాల బిల్లు, యితర ఖర్చులూ యి తకంటే పెరుగగలవనీ శ్రీ పాటిల్ చెప్పారు.

రవాణా చార్జీల పెరుగుదల, సరుకుల వర్గాల రీత్యా కొన్నింటి విషయంలో సర్దుబాట్లు జరుగుతాయనీ ఇనుము, ఉక్కు, సిమెంటు, రాయి, సున్నపురాయి, ఖనిజాల మొదలైన వాటికి నూటికి 4 నుంచి 7 వంతుల వరకూ, ప్రమాదకరంకాని పెట్రోలియం ఉత్పత్తులపై నూటికి 8 వంతులూ పెరుగగలవని శ్రీ పాటిల్ అన్నారు.

అయితే ఎగుమతిదేసే కిరోసిన్, ఇనుప ఖనిజం విషయంలో రవాణా రేట్లలో మార్పు వుండదనీ, బొగ్గు రవాణా రేటు క్రితపు బడ్జెటులో సవరించిన దునా ఆ రేటులో కూడా మార్పు వుండరాదన్నారు. ఆహార ధాన్యాల రవాణా రేటు అతి తక్కువగావున్నా ఆ రేటులో కూడా మార్పు తలపెట్టలేదన్నారు రైల్వే మంత్రి. వీటితోపాటు, ప్రమాదకర వస్తువులు మినహాగా, హెచ్చు తరగతికి చెందిన సరుకులు ముఖ్యంగా నూలు వస్త్రాలతోనవో తయారీ సరుకుల రవాణా చార్జీల తగ్గింపు, హెచ్చు రేట్లు, తగు రేట్లుగల సరుకుల మధ్యగల వ్యత్యాసాన్ని తొలగించవల్సి వున్నదని కూడా శ్రీ పాటిల్ చెప్పారు.

రవాణా చార్జీల విషయంలో తలపెట్టిన సర్దుబాట్ల ఫలితంగా రు. 6.9 కోట్లు అదనపు ఆదాయం రాగలదని శ్రీ పాటిల్ అన్నారు

ప్రయాణీకుల చార్జీలు

ఐదు కిలోమీటర్ల దూరంవరకూ మూడవ తరగతి ప్రయాణపు చార్జీలు పెరుగవు. అరు కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్ల దూరానికి టిక్కెట్టు ఒక్కంటికి 1 నయాపైసనుంచి 5 నయాపైసలు అదనంగా చెల్లించాలి. సీజను టిక్కెట్లవారుకాక, మూడవ తరగతి రైలు ప్రయాణీకులలో నూటికి 70 మంది 50 కిలోమీటర్లలోపు దూరం ప్రయాణాలు చేసేవారనీ, అట్టి ప్రయాణీకులపై 1962-63లో కి.మీ.కి 1 నోట్లనీ, వీరు రైళ్ళు మినహాగా యితర అన్ని రైళ్ళలో ప్రయాణం చేసిన వారి మొత్తం సంఖ్యలో పై సంఖ్య నూటికి 78 వంతులనీ, వారి హెచ్చు సంఖ్య దృష్ట్యా ఈ పెంపుదల అతి స్వల్పమనీ రైల్వే మంత్రి అన్నారు.

పై ముఖ్యమైన మినహాయింపులకు లోబడి, మూడవ తరగతి, రెండవ తరగతి ప్రయాణపు చార్జీలు 800 కిలోమీటర్ల దూరంవరకూ, నూటికి 10 వంతులనీ, 800 కిలోమీటర్ల నుంచి 1500 కిలోమీటర్ల దూరం వరకూ, నూటికి 5.8 వంతులూ, 1500 నుంచి 3000 కిలోమీటర్ల దూరం వరకూ నూటికి 3.1 వంతులూ చార్జీలు పెరుగగలవనీ, దేశంలో ఒక మూల నుంచి మరొక మూలకు చేసే అతిదూర ప్రయాణాలకు సైతం మూడు మూలు మూడవ తరగతి చార్జీ రు. 1.70 పెరుగుతుందనీ, మెయిలులో మూడవ తరగతి ప్రయాణపు చార్జీ, రెండు రూపాయలు పెరుగుతుందనీ, రెండవ తరగతి ప్రయాణపు చార్జీ రు. 3.60 పెరుగగలదనీ రైల్వేమంత్రి చెప్పారు.

మొదటితరగతి, ఎయిరుకండిషన్డ్ తరగతుల ప్రయాణపు చార్జీల విషయంలో, వెయ్యి కిలోమీటర్ల దూరం వరకూ మొదటి తరగతి చార్జీ నూటికి 10 వంతులూ, 1200 కిలోమీటర్ల దూరంవరకూ ఎయిర్ కండిషన్డ్ తరగతి చార్జీ నూటికి 10 వంతులూ, పెరుగగలదన్నారు. ఆపై దూరాలకు చార్జీ క్రమంగా తగ్గుతుందనీ, ఎయిర్ కండిషన్డ్ తరగతి చార్జీ 1500 కిలోమీటర్లకూ నూటికి 8.1 వంతులనీ, మొదటి తరగతి చార్జీ నూటికి 7 వంతులూ, మూడవ తరగతి మెయిలు చార్జీ నూటికి 5.8 వంతులూ పెరుగగలదన్నారు.

సీజను టిక్కెట్ల చార్జీలన్నీ పెరగబోవనీ, చారిత్రిక కారణాలవల్ల ప్రస్తుతం అతి తక్కువగా వున్న సీజను టిక్కెట్ల రేట్లు మాత్రం పెరుగుతాయనీ, వివిధ నగరాలకు సీజను టిక్కెట్ల రేట్లు ఒకే విధంగా వుండకూడనే ఆనర్సుబాటు చేయడం జరిగినదన్నారు.

రైల్వే మంత్రి యింకా యిలా అన్నారు:

"బొంబాయి, కలకత్తా ప్రాంతాలలో సీజను టిక్కెట్ల రేట్ల గరిష్ఠ మొత్తం దూరానికి 50 నయాపైసలు పెరుగుతాయి. అంతకంటె తక్కువ దూరానికి తక్కువ పెరుగుతాయి. మొదటి తరగతి సీజను టిక్కెట్ల విషయంలో ఒక్క మద్రాసు ప్రాంతంలో చార్జీ నూటికి 10 వంతులు పెరుగుతుంది. ఢిల్లీ, పూనా, లక్నో, సికిందరాబాదు నగరాల విషయంలో సీజను టిక్కెట్ల చార్జీలలో మార్పు లేదు. రెండు నగరాలలో మూడవతరగతి సీజను టిక్కెట్టురేటు పరిమితంగా పెరిగినప్పటికీ, ఒక ప్రయాణానికి ఒక నయాపైసా లేక అంతకంటె తక్కువ పెరిగింది.

ప్రయాణీకుల చార్జీలపై సర్దుబాట్ల ఫలితంగా, 1962-63లో మాదిరిగా ప్రయాణీకుల సంఖ్య రవ్వంత తగ్గినా వచ్చే సంవత్సరం రు. 18.06 కోట్లు అదనపు ఆదాయం రాగలదని అంచనా.

1964-65లో నిల్వంది సరుకు భత్యం, యితరభత్యాల పెరుగుదలవల్ల మరింత పెరుగనున్నది.

ఈ బడ్జెటుతోపాటు సమర్పించిన వివరణ పత్రంలో ప్రతిపాదనల వివరాలు, చిన్నసరుకుల చార్జీలలో స్వల్పమైన మార్పులు, కనీసచార్జీలు, లగేజి రేట్లు, జాబితాల్లో రవాణా రేట్లు యివ్వడం జరిగి ది. ఈ ప్రతిపాదనల్లో టి ఫలితంగా రు. 21 కోట్లు అదనపుఆదాయంరాగలదనిఅంచనా.

సవరించిన అంచనాలు

సమీక్షా సంవత్సరంలో, సరుకుల రవాణాకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం, అదనపు ప్రయాణీకుల రైళ్ళు తగినన్ని ఏర్పాటు చేయడం జరిగినదని రైల్వేమంత్రి పత్రంలో సవరించిన అంచనాలను వివరిస్తూ చెప్పారు.

1964-65 లో అంతకుముందు సంవత్సరంకంటె 17 మిలియను టన్నుల అదనపు సరుకులను రవాణా చేయడానికి సన్నద్ధంగా వున్నప్పటికీ, రవాణా అవసరాలు తగ్గుదలవల్ల ఆశించిన అదనపు గిరాకీ తలెత్తలేదన్నారు. ఈ సంవత్సరం మొదటి తొమ్మిది నెలలలో బొగ్గు రవాణా ప్రస్తుత సంవత్సరం యిదే కాలంలో రవాణా అయిన మొత్తం కంటె సుమారు 2½ మిలియను టన్నులు తక్కువ. ఉక్కు ఫ్యాక్టరీలకు ముడిసరుకుల రవాణా కూడా యీ కాలంలో స్వల్పంగా తగ్గిది. ఖనిజాల ఎగుమతి ఒక మిలియను టన్నులు పెరుగుతుందనుకుంటే అందులో నాలుగో వంతే పెరిగింది. ఆదాయం చేజే

(2 వ పేజీ చూడుడు)

ఈనెల 16న రాష్ట్రగవర్నర్ శ్రీ కొట్టంఠానుపిళ్లై ఆధ్యక్షతన ఉస్మానియామహిళాకళాశాల వార్షికోత్సవం జరిగినప్పుడు గవర్నరు సతీమణి బచ్చుమతి వితరణ చేసిన దృశ్య.

పికింగ్ భక్తుల నిర్బంధం సమంజసమైనదేనన్న శ్రీ నందా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

అతివాద కమ్యూనిస్టుల చర్యలు కార్యకలాపాలు జాతీయ భద్రతకు ప్రమాదకారిగా పరిణమించాయని ప్రభుత్వం స్థిరాభిప్రాయానికి వచ్చిందని కేంద్రహోంమంత్రి శ్రీ.ఎల్.నందా నేడు లోకసభలో ప్రకటించారు.

దాదాపు 900 మంది అతివాద కమ్యూనిస్టుల నిర్బంధములో ఉంచడాన్ని హోం మంత్రిసమర్థిస్తూ వీరంతా రైలునాశకులని అనారు. విచ్ఛిన్నకరమైన జాతీయ వ్యతిరేక కార్యకలాపాలకు వీరు కుట్ర పన్నుతున్నట్లు వివరించే 45 పేజీల లఘుపుస్తకాన్ని పార్లమెంటుసభ్యులకు అందించారు. దీనిలో ప్రభుత్వం అతివాద కమ్యూనిస్టుల అరెస్టుకు దారితీసిన కారణాలు వివరించబడినవి.

ప్రజాప్రయోజనాలు దేశరక్షణ దృష్ట్యా ఈ కమ్యూనిస్టుల చర్యలు అతిగా వెళ్లకుండ అడ్డుపడడం తప్పదని ప్రభుత్వము భావిస్తున్నదని హోం మంత్రి తెలిపారు.

రాజకీయ పార్టీలకు లభించిన విరాళాలు

కాంగ్రెస్‌కు 98 లక్షలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

1961 మధ్య కాలంనుంచి 1964 సెప్టెంబరువరకూ దేశంలోని కంపెనీలు వివిధ రాజకీయ పార్టీలకు 1.16 కోట్ల రూపాయలు విరాళాలిచ్చాయని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్నటి రోజున లోకసభలో ప్రకటించారు.

ఈ ప్రకటనలో వివరాల ప్రకారం స్వతంత్ర పార్టీకి రు. 15,66,018 లు, ప్రజా సోషలిస్టుపార్టీకి రు 54,284 లు, జనసంఘానికి రు. 8425 లు విరాళాలివ్వబడ్డాయి.

కమ్యూనిస్టులకు కూడా రు. 2828 లు విరాళాలు ఇచ్చారు.

ఒరిస్సా కాంగ్రెసుపార్టి నాయకుడుగా సదాశివ త్రిపాఠీ పోటీ

భువనేశ్వర్, ఫిబ్రవరి 18

ఒరిస్సా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి మాజీ మంత్రి శ్రీ సదాశివ త్రిపాఠీ పోటీ చేయాలని నిర్ణయించారు.

ప్రస్తుత ప్రభుత్వంలో శ్రీ త్రిపాఠీ రెవెన్యూ, ఎక్సయిజు, అటవీశాఖ మంత్రిగా వున్నారు.

శ్రీ బిజూ పట్నాయక్, మిశ్రా, నీలమణి రౌతాయ్, ప్రజేశ్ కాంగ్రెసు కార్యదర్శి తదితరులతో చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకోబడింది.

19 వ తేదీ సాయంత్రం శ్రీ బిరెన్ మిత్రా రాజీనామాను అంగీకరించటానికి కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరుగుతుంది.

ఆంధ్ర విద్యుచ్ఛక్తి గ్రిడ్ రెండుగా చీలే ప్రమాదం

హైదరాబాద్, ఫిబ్ర 18

కేంద్ర జల, విద్యుత్ ప్రాజెక్టుల శాఖవారు రూపకల్పనచేసిన ప్రణాళిక ప్రకారం దేశంలోని విద్యుత్ గ్రిడ్స్‌ను పునర్వ్యవస్థీకరించటం జరిగితే, ఆంధ్ర రాష్ట్రంలోని గ్రిడ్ రెండుగా చీలిపోయే ప్రమాదముంది.

ఇటువంటి రూపకల్పనలు ఆచరణలోకి వచ్చేవరకి చాలకాలం పడుతుంది. కాబట్టి వెంటనే ఆందోళన పడాల్సిన పని లేకపోయినా మన రాష్ట్రానికి కేంద్ర చేతుల్లో జరిగిన అన్యాయం దృష్ట్యా విషయం తెల్సుకోవాల్సిన అవసరంవుంది.

ప్రస్తుతం దక్షిణ రాష్ట్రాల విద్యుచ్ఛక్తి పథకాలన్నీ ఒకే గ్రిడ్‌లో వున్నాయి రూపకల్పనచేసిన ప్రణాళిక నిజమైతే, భారతదేశం ఏడు విద్యుత్ మండలాలుగా విభజింపబడి ఉత్తర ఆంధ్ర ఒక మండలంలోను, దక్షిణ ఆంధ్ర ఒక మండలంలోను చేర్చబడతాయి.

ఒక ప్రక్క బొగ్గుతో రెండవప్రక్క నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని సమన్వయంచేసే అవకాశం దీనివల్ల కోల్పోయి, బొగ్గుతో థర్మల్ విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసే అవకాశం ఒక మండలంలోకి, జల విద్యుత్ ప్రాజెక్టులు రెండవ మండలంలోకి పోయి, పరిపాలనా దృష్ట్యా అనేక ఇబ్బందులు, ఒకే రాష్ట్రంలో రెండు ప్రాంతాల్లో రెండు రేట్లు తదితర సమస్యలు తృన్నంకాగలవని అధికారులు అంటున్నారు.

ఒక అధికారప్రతినిధి మాట్లాడుతూ రూపకల్పనచేసిన ఈ ప్రణాళిక అమలు గురించి ఏమీ వినరాకపోయినా, దానిని ఉపసంహరించటం మాత్రం జరగలేదని అన్నారు.

అనంతపురంలో పోలీసు కాల్పులు

హైదరాబాద్, ఫిబ్రవరి 18

అనంతపురము జిల్లాలోని హిందుపురములో నేడు ఉదయము దౌర్జన్యయుత చర్యలకు దిగిన హిందీ వ్యతిరేక ఉద్యమ ప్రదర్శకులకు పుపై పోలీసులు కాల్పులు జరుపగా ఇరువురు గాయపడ్డారని ఇక్కడ అందిన అధికార వార్తలబట్టి తెలియుచున్నది.

స్థానిక కాలేజీకాపీసు భవనానికి నిప్పంటించాలని ఈ గుంపు ప్రయత్నించినట్లు తెలియుచున్నది.

హిందీపరీక్షలువాయిదా

హైదరాబాద్, ఫిబ్ర18

ఈనెల 27వ తేదీన మొదలవనలసియున్న హైదరాబాదు హిందీ ప్రచార సభ పరీక్షలు రాష్ట్రములో అల్లరి పరిస్థితుల దృష్ట్యా వాయిదా పడినవి. తేదీలు తిరిగి ప్రకటింపబడగలవు.

ఇండియాకు ఒక్క సంవత్సరంలో 9 లక్షల పాకిస్తానీయుల వలస

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

జనవరి 1964 నుంచి తూర్పు పాకిస్తాన్ నుంచి తొమ్మిది లక్షలకు పైగా ప్రజలు భారతదేశంలోకి వచ్చారని నిన్న చేసిన ఒక ప్రకటన తెలియచేస్తున్నది.

ఇందులో సగం మందికిపైగా సర్టిఫికెట్లు పుచ్చుకొనే భారతదేశంలో ప్రవేశించారు.

బడ్జెటు సంగ్రహ స్వరూపం

(కోట్ల రూపాయలలో)

	అసలు 1963-64	బడ్జెటు 1965-65	సవరించిన అంచనా 1964 65	బడ్జెటు 1965-66
మొత్తము ఆదాయము.	632.2	668.00	660.00	716.00 *
సాధారణ రెవిన్యూ పద్దు క్రింద నిర్వహణ వ్యయము నికరం అంటే అప్పులూ, వసూళ్ళూ పోను.	392.13	414.68	432.68	457.84
రెవిన్యూ శాఖానుంచి అరుగుదల రిజర్వు నిధికి జమ	80 00	83.00	83 00	85 00
పింఛను నిధికి జమ	..	19 00	11.50	12.00
నికర అమ్మంశాపాతు వయ్యేము (రెవిన్యూ పద్దుక్రింద జరిగిన నిర్మాణాల ఖర్చుతోసహా)	14 89	17 22	15.81	16.02
మొత్తము	487.02	533 90	542 99	570 86
నికర రైల్వే ఆదాయము	145.19	134.10	117 01	145.14
జనరల్ రెవిన్యూ పద్దుకు చెల్లింపులు:				
(ఎ) రైల్వేపెట్టుబడిపై డివిడెండు (1962-63లో 4.25 శాతం 1963-64లో 4.50 శాతం 1964-65, 1965-66ల్లో కొత్త పెట్టుబడిపై 5 75 శాతం)	83.45	90.73	92.02	103.40
(బి) ప్రయాణపు చార్జీలపై పన్నుకు బదులుగా రాష్ట్రాలకు జరిపిన చేసిన మొత్తము.	12.50	12.50	12.50	12.50
మిగులు నికరం	49 24	30.87	12.49	29.24

* ప్రయాణపు చార్జీలలోనూ, సరుకు రవాణా చార్జీలలోనూ ఇప్పుడు తలపెట్టిన సర్దుబాట్ల ఫలితముగా వస్తుందని అంచనా వేయబడిన అదనపు ఆదాయము రూ. 21 కోట్లు కూడా యీ మొత్తములో చేరి ఉంది. ప్రయాణపు చార్జీల పద్దుక్రింద అదనముగా రూ. 13 50 కోట్లూ సరుకు రవాణా చార్జీల పద్దుక్రింద అదనముగా రూ. 6.90 కోట్లు ఇతర రైల్వే ఆదాయ వనరుల క్రింద అదనముగా రూ. 60 లక్షలూ ఆదాయము వస్తుందని అంచనా.

ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

బ్రాంచీ

కాచిగూడ

(హైద్రాబాద్ ఆం. ప్ర)

స్టేషన్ రోడ్ లో

22-2-1965 న తెరువబడును.

బుడాపెస్టు అసెంబుల్ సమ్మేళనం
హంగేరియన్ జానపదనృత్య సంగీతం, కార్యక్రమం
1965 ఫిబ్రవరి 19 20,21 తేదీలు
ప్రతిరోజు సా॥ 6-30 గం॥
రవీంద్రభారతి- హైదరాబాద్
ప్రవేశరుసుము :
రు: 10/- 5/-; 3/-; 2/-.
17-2-65 నుండి అడ్వాన్సు బుకింగ్.
(1) సమాచారశాఖ- హైదరాబాద్ ఉ॥ 10-30 నుండి సా॥ 5-0 గం॥
(2) రవీంద్రభారతి- హైదరాబాద్ ఉ॥ 10-30 నుండి సా॥ 8-0 గం॥
కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ, మంత్రాంగం నిర్వహణలో
గమనిక: రు. 10-00 టికెట్లు సమాచారశాఖలో మాత్రమే అమ్మబడును.

18వ వారం
వి. శాంతారామ్:
గీత్ గాయా పత్థరోనే
(ఈస్టుమన్ కలర్)
శా॥ రాజశ్రీ శాంతారాం, జితేంద్ర, భారతి, సురేంద్ర. కె. దాటి.
దర్శకత్వం: వి. శాంతారాం
నౌరంగ్-హైదరాబాద్
ఆటలు: 2-45, 6-00, 9-30.
—విజయ రిలీజ్.

19 వ వారం
సుబోధ్ ముఖర్జీ ప్రొడక్షన్స్
ఏప్రిల్ ఫూల్
(ఈస్టుమన్ కలర్)
శా: సైరాబాను, విశ్వజిత్, జయంతి.
సంగీతం: శంకర్ జైకిషన్.
అశోక్-హైదరాబాద్
ప్రతిరోజు 2-45, 6-00, 9-30
ప్రకాశ్ టాకీస్-గుల్బర్గా
—ధవలక్ష్మి పిక్చర్స్ విడుదల

18 వ సంయుక్త వారం
విజయ ప్రొడక్షన్స్
రాఘవేంద్రరావు
నేటినుండి
బసంత్ సెలెక్టు-బోలారం
ఆటలు: 1-00, 5-00, 9-00

వివేకవర్ధనీ విద్యార్థుల చిత్రకళా ప్రదర్శనం

హైదరాబాద్, ఫిబ్ర 18

వివేకవర్ధనీ కళాశాల విద్యార్థులు గీసిన చిత్రాల ప్రదర్శన నొకదానికి లలితకళల కళాశాల ప్రిన్సిపాల్ సలామత్ అలీఖాన్ 15వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

ఇటువంటి ప్రదర్శన ఏర్పాటు చేసినందుకు, ఇటువంటిపోటీ ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను ఆయన అభినందించారు. చిత్రకళలో నవీన పోకడలను అనుసరించడంలో జాగ్రత్త వహించాలని హెచ్చరించారు.

—....

భాషాసమస్యపై ప్రతిపక్ష నాయకుల సమావేశం

త్వరలో ప్రధానిశాస్త్రిచే ఏర్పాటు

న్యూఢిల్లీ ఫిబ్ర 18

భాషాసమస్యను గూర్చి చర్చించుటకు పార్లమెంటులోని వివిధ పార్టీల నాయకులతాము ఆహ్వానింపదలుస్తున్నామని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని లాల్ బహద్దుర్ శాస్త్రి నిన్న తెలిపారు. రెండ్రోజుల్లోగా ఈ సమావేశము ఏర్పాటు చేయబడుతుంది.

ప్రతిపక్ష నాయకుల సమావేశములోనురాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలోను చేయబడిన సూచనలు తుదినిర్ణయం కొరకు కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ సమావేశం ముందు ఉంచబడుతవి.

చాంద్రక్రోధి సంవత్సర మాఘ కృష్ణ
చవితి రా 8-58 హస్త సా 5-15
రా వ 1-16 మొ: 2-52 వరకు
(శాలివాహన శకము: 80-11-1886)
19-2-1965 శుక్రవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

19-2-1965
శుక్రవారము

పార్లమెంటు సమావేశము

పార్లమెంటు బడ్జెటుసమావేశము మొన్న ప్రారంభమైన లోక్‌సభ, రాజ్యసభ సంయుక్త సమావేశములో పార్లమెంటు బడ్జెటు సమావేశమును ప్రారంభించినారు. ప్రధాని శ్రీలాల్ బహద్దుర్ శాస్త్రి యింతకు ముందు వివరించినట్లు హిందీ రానికారణాన రెండవ అధికారభాష అయిన ఇంగ్లీషులోనే రాష్ట్రపతి పార్లమెంటులోప్రసంగించినారు. ఈవిషయాన్ని గమనించకుండా పార్లమెంటులోని సంయుక్త సోషలిస్టు, జనసంఘం పార్టీల సభ్యులు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ప్రసంగమును బహిష్కరించడము చాల విచారకరమైన విషయము. చిన్న చిన్న విషయాలలో హిందీ అభిమానులు యిటువంటి పట్టింపులను ప్రదర్శించడమువలన భాషాసమస్య మరింత క్లిష్టముగా తయారగుచున్నది. భాషాసమస్యను క్లిష్టపరచడమే శాకయిటువంటి బహిష్కరణలు మన పార్లమెంటు గౌరవానికి, ప్రజాస్వామిక సత్సంప్రదాయాలకు భంగము కలిగించగలవు. అందువలన పార్లమెంటు ప్రారంభ సమావేశములో రాష్ట్రపతిప్రసంగానికి వ్యతిరేకముగాసంయుక్త సోషలిస్టుపార్టీ, జనసంఘం సభ్యులుచేసిన బహిష్కరణను ప్రజాస్వామికవాదు లెవరును బలపరచజాలరు.

అందరు ఆశించినట్లుగానే రాష్ట్రపతి తమ ప్రసంగములో భాషా సమస్యను ప్రస్తావించినారు. ఇటీవల మదరాసులో హిందీకి వ్యతిరేకముగా జరిగిన అరాజక చర్యలపట్ల రాష్ట్రపతి విచారమును ప్రకటించినారు. అధికారభాష విషయములో ప్రధాని శీలాల్ బహద్దర్ శాస్త్రి పలుమారులు పునరుద్ఘాటించిన స్వర్గీయ జవహర్లాల్ హామీలను దేశ సమైక్యత దృష్ట్యా యెట్టి షరతులు లేకుండా అమలుపరచుట జరుగగలదని. యిందుకు సంబంధించిన అన్నివిషయాలను పార్లమెంటు సాకల్యముగా పరిశీలించగలదని రాష్ట్రపతిడాక్టర్ రాధాకృష్ణ తమ ప్రసంగములో స్పష్టముచేసినారు. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ పార్లమెంటులోచేసిన స్పష్టీకరణ తరువాత యిక యెవరికిని అధికారభాష విషయములో యెట్టి అపోహలుగాని, అనుమానాలుగాని ఉండవలసినఅవసరములేదు స్వర్గీయ జవహర్లాల్ హామీలకు యేదోవొక విధముగా చట్టస్వరూపము దొరకగలదు; అందువలన యిక అల్లరులకు, ఆందోళనలకు, భాషావిషయకమైన ముఠారాజకీయాలకు యెంత మాత్రము తావుండరాదు.

నిజానికి యీనాడు భాషాసమస్యకంటే జటిలమైన సమస్యలను మనదేశము యెదుర్కొంటున్నది; అనవసరముగా భాషాసమస్యమీద అంతులేని దుమారము లేవదీయబడినది. ఆహారధాన్యాల కరువు సమస్య, ధరల విపరీతమైన పెరుగుదల సమస్య యథాతథముగానే ఉన్నవి; మన ఆర్థికపరిస్థితిఏమాత్రముసంతృప్తికరముగాలేదు; తృతీయ ప్రణాళిక అంచనాలకు అనుగుణముగా ఫలితాలనిచ్చుటలేదు. ఈ విషయాలన్నిటిని జాగ్రత్తగా పరిశీలించి సమస్యల పరిష్కారానికి పటిష్ఠమైన చర్యలను తీసుకొనకపోయినచో భవిష్యత్తు మరింత క్లిష్టముగా తయారుకాగలదు. పారిశ్రామిక ఉత్పత్తి పెరిగినదనియు, పంటలు సంతృప్తికరముగా నున్నవనియు రాష్ట్రపతి తమ ప్రసంగములో తెలిపినారు; యిదికాంత, ప్రోత్సాహకరమైన సంగతి. అత్యంతమైన సమర్థతతో వనరులన్నిటిని ఉపయోగించుకొని ఉత్పత్తులను అత్యధికము చేయడము నాలుగవ ప్రణాళిక ఆశయమని రాష్ట్రపతి తమ పార్లమెంటు ప్రసంగములో వెల్లడించినారు. ఈఆశయ సాఫల్యానికి గట్టికృషి జరుగవలసి యుండును. అలీన విధానము, శాంతియుత సహజీవనము శాంతియుత ప్రయోజనాల కొరకు అణుశక్తిని వినియోగించడము భారతదేశపు విధానాలని రాష్ట్రపతి మరొక మారు ఉద్ఘాటించినారు. జాతీయ సమైక్యతకు, జాతీయ అభ్యున్నతికి దోహదముచేసెడి మాటలకు, చేతలకు పార్లమెంటు అన్నిటికంటె యెక్కువ ప్రాముఖ్యత నీయగలదని ఆశించుచున్నాము.

—....

సిద్దిపేటలో గీతాయజ్ఞం

సిద్దిపేట, ఫిబ్రవరి 18

సిద్దిపేటలో శ్రీ విద్యాప్రకాశ నందగిరి స్వాముల వారిచే ముప్పదివేల రూపాయల వ్యయముతో నూతనముగా నిర్మింపబడిన గీతాభవనమునకు ప్రారంభోత్సవము చేయబడినది. జనవరి 21వ తేదీనుండి 18 రోజులు గీతాయజ్ఞము జరిగినది. శ్రీ కాళహస్తి శ్రీ శుక్రబ్రహ్మశ్రమాధిపకులు శ్రీ విద్యా ప్రకాశనందగిరి స్వాముల వారు ఉదయము, సాయంత్రము రోజునకొక అధ్యాయము గీతను గురించి ఉపన్యసించారు.

జనవరి 28 నుండి శ్రీ సహజానంద గీతాసమాజము చతుర్థ వార్షికోత్సవములు 31 వ తేదీవరకు జరిగినవి. ఈ సభలకు శ్రీ పరాశరం గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఉమాపతి లక్ష్మీరాజశర్మ, వేమగుంటి నర్సింహాచార్యులు, డింగరి నర్సింహాచార్యులు, గొరీశట్లమెట్టాము శర్మ, మెట్టాము త్యోషి, ఉమాపతి పద్మనాభశర్మ, శేషశట్టరు తిర్మలాచార్యులు, ముడుంబై గోవిందాచార్యులు, నల్లా వెంకట్రాది మొదలగు వారు భగవద్గీతను గురించి ఉపన్యసించారు.

శ్రీ సహజానంద గీతాసమాజము వారు ఉపన్యాసకులను, శ్రీ స్వాముల వారిని తగురీతిని సత్కరించిరి. సహాయ కార్యదర్శి శ్రీ జిల్లా వెంకటేశం, గీతాభవన నిర్మాణమునకై తోడ్పడిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యదర్శి శ్రీ మురంశెట్టి విశ్వనాథము వార్షిక నివేదికను సమర్పించారు. అధ్యక్షులు శ్రీ రేకాంబయ్య అభినందనములతో కార్యక్రములు ముగిసినవి

.....

బొంబాయికి ఫిన్నిష్ అధ్యక్షుని రాక

బొంబాయి, ఫిబ్రవరి 18

ఫిన్లాండ్ అధ్యక్షులు కెక్కోనెన్ సతీసమేతంగా బెంగుళూర్ నుండి ఇక్కడికి ప్రత్యేక విమానంలో వచ్చారు. వీరి కాంతాకేజ్ విమానాశ్రయంలోమనమైనస్వాగతంఇవ్వబడినది.

మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చరియన్, శ్రీమతి తారా చరియన్, ముఖ్యమంత్రి పి.వి.నాయక్, శ్రీమతి వత్సలనాయక్ ఈ అతిథులకు స్వాగతం చెప్పారు. నాయక్ ఫిన్నిష్ అధ్యక్షునికి బొంబాయి మేయర్ డాక్టర్ బి.పి. దిగ్వి పరిచయం చేశారు

—

ప. గోదావరి జిల్లాలో కలరా వ్యాప్తి

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 18

పశ్చిమ గోదావరి జిల్లా కార్యాలయానికి చేరిన వార్తల ప్రకారం రాచెర్ల, వల్లూరుపల్లి, అనంతపల్లి, నల్లజెర్ల, అడవిగొలను గ్రామాలలో కలరా వ్యాపించింది.

రైల్వే బడ్జెటు విశేషాలు

(మొదటిపేజీ తరువాయి)

యితర రవాణాలు ఈసంవత్సరము 5 మిలియనుటన్నులు పెరుగుతాయని ఆశించగా 1 న్నర మిలియనుటన్నులు మాత్రమే పెరిగింది. గత కొలదివారాలలో సరుకుల రవాణాపెరిగిన పోకడలు కన్పించినా, క్రిందటి సంవత్సరం కంటె ఈ సంవత్సరం సరుకులరవాణా 8 మిలియను టన్నులుమాత్రం పెరిగినదనాలి.

పై పరిస్థితులదృష్ట్యా, సరుకుల రవాణావల్ల వచ్చేఆదాయం రు. 482 కోట్లని బడ్జెటులో అంచనావేసినా, రు. 26 కోట్లు తగ్గుతుంది, అయితే ప్రయాణీకులవల్ల రానున్నఆదాయం బడ్జెటు అంచనాఅయిన రు. 184 కోట్లనుమించి రు. 200 కోట్లవరకూ వచ్చేసూచన వున్నందున ఆ లోటు కొంత భర్తీఅవుతుంది. నికరముగా, సరుకుల రవాణావల్లా, ప్రయాణీకులవల్లా, రానున్నఆదాయం రు. 630 కోట్లు. అంటే బడ్జెటులో ఆశించిన మొత్తముకంటె రు. 8 కోట్లు లేక నూటికి 1 1/4 వంతులు తక్కువ. రైల్వేల నిర్వహణఖర్చులు బడ్జెటు అంచనాలకు మించి రూ 18 కోట్ల మేరకు పెరిగాయి. బడ్జెటుఅంచనా రూ 414.68 కోట్లు మాత్రమేకాగా ఇదునిమిత్తం రూ 432.68 కోట్ల మేరకు ఖర్చుకాగలదని ప్రస్తుతపు అంచనా. ఈ సంవత్సరంలో ముఖ్యముగా ఉద్యోగులకు జీతాలరూపేణా ఎక్కువమొత్తం చెల్లింపవలసిరావడం చేత ఈఖర్చు పెరిగింది. గతసంవత్సరపు బడ్జెటు ప్రవేశపెట్టినప్పటినుంచి ఇప్పటి వరకు ఉద్యోగుల కరువుభత్యపు రేట్లు రెండుసార్లు సవరించడంజరిగింది. 1964 ఫిబ్రవరి 1 వ తేదీనుంచి కరువుభత్యం పెరిగినట్లు 1964 మే నెలలోనూ, 1964 అక్టోబరు 1 వ తేదీ నుంచి కరువుభత్యం పెంచినట్లు 1965 జనవరిలోనూ ప్రకటించడం జరిగింది. ఇలా మొదటిసారి కరువుభత్యం పెంచడమువల్ల రూ 6.58 కోట్లు, రెండవసారి కరువుభత్యం పెంచడంవల్ల రూ 8.28కోట్లు ఈ సంవత్సరం మొత్తంమీద అదనముగా ఖర్చుఅయినది. రైల్వేఉద్యోగుల పిల్లలకు బడిజీతం మురాఇచ్చేందుకుగాను బడ్జెటుకు పూర్వంనుంచీ అమలు పరచిన కేంద్రప్రభుత్వ పథకముక్రింద ప్రస్తుత సంవత్సరంలోనే రు. 16కోట్లు ఖర్చుఅయింది. ఇదిగాక రైల్వే ఉద్యోగులు పనిగంటలకుమించి అదనముగా పనిచేసినందుకుగాను ఇచ్చే అలవెన్సుల రేట్లు మొదలైనవి సవరించడం మూలముగా రూ 1.44 కోట్లు అదనముగా ఖర్చు అయింది. మొత్తంమీద నిర్వహణ ఖర్చులో ఉద్యోగుల జీతభత్యాల క్రింద అయ్యేఖర్చు రు. 19 కోట్లమేరకు పెరిగింది.

ఈ సంవత్సరములో బొగ్గుధరలు నాల్గుసార్లు పెరిగింది. అమ్మకపువున్న ఎత్తైనఅనుంకాలు కలుపుకొనిబొగ్గు కనుగోలు నిమిత్తం ఈ సంవత్సరము రూ 1.19 కోట్లు అదనముగా ఖర్చు అయ్యింది. రైలుమార్గాల సంరక్షణ నిర్వహించబడిన సివిల్ ఇంజినీరింగు నిర్మాణపనులు దెబ్బతిన్న పాంబన్ వంతెన పునర్నిర్మాణం మొదలైన పనులకుఅయినఖర్చులుఇతరాతరపద్దు క్రింద అయ్యేఖర్చులుకూడా ఈసంవత్సరము పెరిగాయి. ఈ ఖర్చులు పొదుపుఉద్యమద్వారా కొంతవరకు తగ్గించడానికి ప్రయత్నించడం జరిగింది. మరోకవంక రవాణాస్థాయి అనుకొన్న దానికంటె తగ్గడంచేత అందుకు అయ్యేఖర్చు కొంత తగ్గింది. అయినప్పటికీ మొత్తమీద నిర్వహణ ఖర్చులు రు. 18 కోట్లమేరకు పెరిగాయి. ఈ మేరకు అనుబంధపుపద్దులు ప్రవేశపెట్టడము జరుగుతోంది. రైలుమార్గాలలో ఒపెన్ లైను నిర్మాణాలకు కేటాయించిన మొత్తంలో రు. ఒకటిన్నరకోట్లు తగ్గించడం, పింఛనునిధిమంచి తక్కువ మొత్తం ఖర్చుకావడం జరిగింది. పెట్టుబడిఖర్చు ఎక్కువకావడంచే అదనముగా రు 1.8 కోట్లు డివిడెండు చెల్లింపవలసివచ్చింది. ఫలితంగా బడ్జెటు అంచనాలో ఆశించిన రు. 30.87 కోట్లు మిగులుమొత్తము రు. 12.49 కోట్లకు తగ్గింది.

నిర్మాణాలకు ఖర్చు

ప్రస్తుత ఆర్థికస్థితిగతుల దృష్ట్యా నిర్మాణాలకు అయ్యేఖర్చులు, ఇతర పెట్టుబడిఖర్చులు రు. 865 కోట్లమేరకు మించకూడదని నిర్ణయించడము జరిగింది. బడ్జెటులో కేటాయించిన మొత్తంకంటె ఇది అయిదు కోట్లు తక్కువ. ఇటీవలకాలంలో రైల్వేల నిర్వహణవిషయంలోనూ, సామర్థ్యం విషయంలోనూ చెప్పుకోదగినంత అభివృద్ధి సాధించడ మూలముగా పెరిగిన అదనపుఖర్చులలో ఎక్కువభాగము భరించడానికి వీలయ్యింది. సరుకుల రవాణాకు 1950-51 లో రోజుకు సగటున 25 రైలుఇంజన్‌లు వాడవలసిరాగా 1963-64 లో వీటిసంఖ్య 2[illegible] తగ్గింది. ఇదేవిధముగా మీటర్‌గేజ్ రైలుమార్గాలలో 1950-51 లో సరుకుల రవాణాకు సగటున 65 రైలు ఇంజన్‌లు వాడవలసిరాగా 1963-64 లో రోజుకు సగటున 42 రైలుఇంజన్‌లు మాత్రమే వాడడం జరుగుతున్నది. గూడ్సుపెట్టెలసగటు దైనందిన వాడకం పూర్వంకంటె నూరికి 86 వంతులు పెరగడంచేత అవసరపుపెట్టుబడి ఖర్చు తగ్గింది. రైల్వే కర్మాగారాలలో పనిచేసే ఉద్యోగులు కొత్త సాధనాలు రూపొందించడానికి ప్రోత్సాహము కల్గించడానికి ఉద్దేశించిన పథకము మూలంగానూ, క్రొత్త యంత్రసాధనాలను వినియోగంలోకి తీసుకురావడంమూలముగానూ పూర్వంకంటే ఎక్కువమంది ఉద్యోగులను నియమించవలసిన అవసరం లేకుండానే ఎక్కువ పనిజరిగేలా చూడడం సాధ్యమయింది.

1963-64వ సంవత్సరపు జమా ఖర్చులు

1963-64వ సంవత్సరంలో రైలు ప్రయాణీకుల ఛార్జీల క్రింద రూ. 5 కోట్లకు పైచిలుకుగానూ, సరుకుల రవాణాఛార్జీలరూపేణా రూ. మూడు వంతుల కోట్లకు పైచిలుకుగానూ అదనపు ఆదాయం లభించింది. ఇదిగాక బకాయిలలో రూ. 1.8 కోట్లు వసూలయ్యింది. ఫలితంగా మొత్తం మీద రవాణాఛార్జీల క్రింద దాదాపు రూ. 10 కోట్లు ఆదాయం వచ్చింది. ఇది క్రొత్త అంచనాలకంటే 1.6 శాతం ఎక్కువ. ఈ ఖర్చుల విషయములో వివరాలు ఇవి. నిర్వహణ ఖర్చులు పూర్వంకంటే రూ. 1.28కోట్ల మేరకు తగ్గాయి. రెవెన్యూ భాగాక్రింద ఖర్చుప్రావిసినిర్మాణాలకు సంబంధించి కోటి రూపాయలు ఆదా అయ్యింది, అయితే జనరల్ రెవెన్యూ భాగాక్రింద చెల్లింపవలసివచ్చిన డివిడెండ్ పెరుగుదలకు ఇది సరిపోయింది. మొత్తంమీద ఈ సంవత్సరంలో రూ. 49.24 కోట్ల మొత్తం మిగులు కన్పించింది. ఈ మొత్తం అభివృద్ధినిధికి జమకట్టడం జరిగింది

1965-66వ సంవత్సరపు అంచనాలు

1965-66 వ సంవత్సరంలో సరుకులు రవాణా సుమారు 10 మిలియనుల టన్నుల మేరకు పెరుగుతుందని అంచనా, ఇందులో అయిదు లక్షల టన్నుల తయారీ ఉక్కు, దుక్కి ఇనుము, సుమారు 25 లక్షల టన్నుల మేరకు ఉక్కుకర్మాగారాలకు అవసరమయ్యే (బొగ్గుతోసహా) ఇతర ముడి సరుకులు, విదేశాలకు ఎగుమతిచేసే నిమిత్తం 10 లక్షల టన్నుల ఖనిజాలు మరో 10 లక్షల టన్నుల సిమెంటు అదనంగా రవాణా అవుతుందనంచనా. ఇందుమూలముగా సరుకుల రవాణా ఛార్జీలక్రింద సుమారు రూ. 28 కోట్లు అదనపు ఆదాయం లభిస్తుంది. సరుకుల రవాణా ఛార్జీల రూపేణా మొత్తం దాదాపు రూ. 485 కోట్ల మేరకు ఆదాయము లభించగలదని అంచనా.

ఈ సంవత్సరంలో ప్రయాణీకుల రవాణా శీఘ్రంగా పెరగడం దృష్ట్యా ప్రస్తుత బడ్జెటు సంవత్సరంలో రైలు ప్రయాణీకుల ఛార్జీల రూపేణా వచ్చే ఆదాయం సుమారు 4 శాతం పెరుగుతుందని అంచనా. ప్రస్తుతపు ప్రయాణీకుల ఛార్జీల రేట్లమీద యిందు మూలముగా రూ. 8 కోట్లు మేరకు అదనపు ఆదాయంలభిస్తుంది. ఈ సంవత్సరంలో ప్రయాణీకుల ఛార్జీలక్రింద రూ. 696 కోట్ల నికరపు ఆదాయం లభిస్తుంది. ఇది గత సంవత్సరం ఆదాయంకంటే రూ. 86 కోట్లు ఎక్కువ.

1964-65వ సంవత్సరంలో ఆశించిన అదనపు ఆదాయంకంటే పెట్టుబడి పెరుగుదల మూలముగా రెల్లింపవలసివచ్చే అదనపు డివిడెండు (రూ. 11 1/2 కోట్లు), అదనపు తరుగుదల ఖర్చులు (రూ. 2 కోట్లు), రైల్వేశాఖ ఆస్తుల నిర్వహణకుఅయ్యే అదనపు ఖర్చులు, రూ. 36 కోట్లు అదనపు ఆదాయం సంపాదించడానికాగాను ఉద్దేశించిన అదనపు రైళ్ళ నిర్వహణకు అయ్యే ఖర్చులు భరించవలసి ఉంటుంది. అయితే ఇందులో ఉద్యోగుల జీతభత్యాలక్రింద తలసరి ఖర్చులు ఇంధనానికి అయ్యే ఖర్చు కలిసి రూ. 1.8 కోట్లకు మించకపోతే ఇలా అదనపు రైళ్ళనిర్వహణ మూలముగా రూ 86 కోట్లు అదనపు ఆదాయం లభిస్తుందని ఆశించబడుతోంది. అయితే 1965-66వ సంవత్సరపు బడ్జెటులో రైల్వే ఉద్యోగుల పిల్లలకు విద్యాసౌకర్యాలు కల్పించేందుకు 1964 మే నెల 1వ తేదీనుంచి అమలు పరచిన పథకంక్రింద మొత్తం 12 నెలలకూ అయ్యే ఖర్చులూ, పే కమీషన్ సిఫార్సులకు అనుగుణంగా పెంచిన ఉద్యోగుల కరువుభత్యం చెల్లించడానికి అయ్యే ఖర్చులూ భరించడానికి కొంత సొమ్ము కేటాయించవలసిఉన్నది. వీటికే 1965-66 లో రూ 9 కోట్లు అదనముగా ఖర్చుకాగలదని అంచనా.

వర్తమాన సంవత్సరంలో యీ పెరుగుదల సుమారు రు. 40 కోట్లు వుంటుంది. దీనినిబట్టిచూస్తే, సంవత్సరం ఆఖరుకు వుండే మిగులు రూ. 8 కోట్లు మాత్రమే. అభివృద్ధి నిధినుంచి వెచ్చింపబడే సాలుసరివ్యయం దాదాపు రూ. 80 కోట్లలోనూ యిదే జరుగుతుందని అంచనా. అభివృద్ధి నిధినుంచి సమకూర్చుకోవాలి, అభివృద్ధి నిధి క్రింద నిర్వహించబడే పథకాలకు పెట్టుబడి సమకూర్చడానికి హెచ్చినప్రస్తుత పెట్టుబడిపై సరళైన, సంతృప్తికరమైన ప్రతిఫలం రైల్వేలకు రావడానికి రూ॥ 85 కోట్ల మిగులు ఉండేటట్లు రైల్వేల ఆర్జన పెరగాలి. కాని, ఈ బడ్జెటులో మిగులు రూ॥ 80 కోట్లు వుటుందని చూపబడినా, చివరకు ఈ యేడాదిలో రూ. 12.49 కోట్లను మించి మిగులు వుండేటట్లులేదు. వచ్చే ఏడాది మిగులు యింతకంటే తక్కువవుండవచ్చు. అందుచే, మిగులుసంతృప్తికరంగా వుండేటట్లు చూసే దుకు తగు మార్గాలు చూడవలసిన అవసరము ఏర్పడింది. ప్రయాణపు ఛార్జీలనూ, సరుకు రవాణా ఛార్జీలనూ యిప్పుడు పెంచతలపెట్టడానికికారణం అదే.

ఇప్పుడు అదనముగా వెచ్చించవలసివచ్చే మొత్తాన్నికూడా దృష్టిలో వుంచుకుని ప్రయాణపు ఛార్జీలలోనూ సరుకుల రవాణాఛార్జీలలోనూమార్పులు చేయడం జరిగిందనీ, అయితే, రైల్వేలపై పడే అదనపు భారంలో కొంత భాగం మాత్రమే రైల్వే వాడకము దార్లపై పడేటట్లు చూడడం జరిగిందని రైల్వేమంత్రి అన్నారు. రైల్వేల స్తోమతను మించి ఖర్చులు పెరిగి, అవి తట్టుకోలేని స్థితులో, రైల్వేల ఆర్థిక పటిష్ఠతను పరిరక్షించడానికి యింకా మరికొంత సర్దుబాట్లు చేయవలసి రావచ్చు. అలాంటి పద్ధతి ఏర్పడినప్పుడుమాత్రమే అనివార్యమైనకనీస అదనపు భారాన్ని రైల్వే వాడకము దార్లపై విధించడం జరుగుతుందని రైల్వే మంత్రి హామీ యిచ్చారు.

ఈ బడ్జెటులో నిర్మాణాలపద్దుక్రింద ఖర్చు అంచనా రూ॥ 846 కోట్లు ఇది వర్తమాన సంవత్సరపు సవరించిన అంచనాకన్న రూ॥ 30 కోట్లు తక్కువ. ప్రణాళికాకాలంలో నిర్మాణాలపై మొత్తం ఖర్చు రూ॥ 1643 కోట్లు. ఆమోదించబడిన మొత్తం రూ॥ 1581 కోట్లకంటే ఇది నూటికి 3.9 వంతులు అంటే రూ॥ 61 కోట్లు హెచ్చు. ఈ ఖర్చు పెరగడానికి కారణం ధరలు పెరుగుదలే. ఉదాహరణకు ఉక్కు, సిమెంటు ధరలను చట్టరీత్యానే పెంచడం జరిగిది. కట్టెమ్స్, ఎత్తైనజీతం కాలు హెచ్చాయి. కేంద్ర అమ్మకపు పన్నులో మార్పులు చేయబడ్డాయి.

తృతీయ ప్రణాళికాకాలములో రైల్వేలకు అవసరమయ్యే విదేశమారకద్రవ్యాన్ని ప్రపంచ బ్యాంకుసహాయం ద్వారానూ, దానికి అనుబంధంగా పనిచేసే అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ సహాయంద్వారానూసమకూర్చుకోవడం జరుగుతోంది.

ఉత్పత్తి కేంద్రాలు

చిత్తరంజన్ రైలింజన్‌ల కర్మాగారం 1964 నాటికి 1691 ఆవిరి రైలింజన్‌లను, 21 డి. సి. ఎలక్ట్రిక్ రైలింజన్‌లను, 2 ఎ. సి. ఎలక్ట్రిక్ రైలింజన్‌లను ఉత్పత్తి చేసింది. ఈయేడాది 158 ఆవిరి రైలింజన్‌లను, 27 ఎలక్ట్రిక్ రైలింజన్‌లూ ఉత్పత్తిచేస్తుంది. ఆవిరి రైలింజన్‌ల స్థానములో డీసెల్ రైలింజన్‌లను, ఎలక్ట్రిక్ రైలింజన్‌లను ప్రవేశపెట్టాలన్న కార్యక్రమానికి అనుగుణంగా చత్తరంజన్ రైలింజన్‌ల కర్మాగారంలో ఆవిరి రైలింజన్‌ల ఉత్పత్తి నిష్కర్షేణా తగ్గించడం జరుగుతుంది. ఈ కర్మాగారంలో ఎలక్ట్రిక్ రైలింజన్‌లూ, వాటికి సంబంధించిన యితర అనుబంధ సాధన సామగ్రులను ఉత్పత్తి చేసేదుకు వీలుగా తగు మార్పులు సమకూరుస్తున్నారు.

పెరంబూరులోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో సుమారు 4 వేల రైలు పెట్టెలు తయారయ్యాయి. వాటిలో 2 వేల రైలు పెట్టెలలో ఫర్నిచరును అమర్చడం కార్యం కూడా జరిగింది. ఆ ఫ్యాక్టరీలో ఉత్పత్తి కార్యక్రమాన్ని వైవిధ్య పరిచారు. పడక సౌకర్యము గల మూడవ తరగతి రైలు పెట్టెలూ, సామాన్ల పెట్టెలే కాకుండా, ఎ. సి. ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ రైలు పెట్టెలను కూడా యీ ఫ్యాక్టరీ యిప్పుడు నిర్మిస్తోంది.

వారణాసిలోని డీసెల్ రైలింజన్‌ల కర్మాగారం యిప్పటికే 12 డీసెల్ రైలింజన్‌లను ఉత్పత్తి చేసింది.

రైల్వే ప్రణాళిక ప్రగతి

వచ్చే సంవత్సరములోనూ, వచ్చే ప్రణాళికా కాలములోనూ అవసరాలను పూర్తిగా తీర్చడానికి రైల్వేల రవాణా సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమంలో సాధించదగినక్రమాను గతమైన ప్రగతిని రైల్వే మంత్రి వివరించారు.

ఆత్యవసర పరిస్థితి ప్రకటించబడిన తొలిరోజులలో నీలగిరి - హార్డింజ్ రైలు సర్వీసును బ్రాడ్ గేజి సర్వీసుగా మార్చాలని నిర్ణయించబడింది. ఆపని పూర్తయింది. ఆబ్రాడ్ గేజి సర్వీసులో రైలుబళ్ళ రాకపోకలు సాగుతున్నాయి. జోధ్‌పూర్ హోస్పేట వరకూ బ్రాడ్‌గేజి రైలుమార్గము నిర్మాణ యాత్రేడాది మధ్యనాటికి పూర్తవుతుంది. సైంతియా-బర్వ్వారాల మధ్య సహీద్‌గంజ్ సర్వీసులో ఇంటరైలు మార్గం నిర్మాణపు పని చురుకుగా సాగుతోంది. ఇందువల్ల అస్సాంరైలు మార్గంలో రైల్వే రవాణా సామర్థ్యం పెరుగుతుంది.

ఢిల్లీ-మద్రాసు, ఢిల్లీ-బొంబాయి, ఢిల్లీ-కలకత్తా, కలకత్తా- నాగపూర్- బొంబాయి ట్రంక్ మార్గాలలో జంటరైలుల నిర్మాణం చాలావరకూ పూర్తయింది. పెచ్, చందా, సింగరేణీ బొగ్గుగనులను అభివృద్ధి పరచడములో సరకు రవాణా పెరిగినందువల్ల, దీనికి గాను గ్రాండ్ ట్రంక్ మార్గమీద డీసిల్ బళ్ళను ప్రవేశపెట్టడం జరుగుతున్నది.

సుమారు 1966 ఏప్రిల్ కల్లా కలకత్తా రేవునుంచి కాన్పూర్ వరకు ఎలెక్ట్రిక్ రైలుబండను ప్రవేశపెట్టుతారు. ఈ రైలుబళ్ళు గ్రాండ్ కార్డు ద్వారా ప్రయాణం చేస్తాయి. ఇంతే కాకుండా, కొన్ని దూర ప్రయాణపు ప్రయాణీకుల రైలుబళ్ళకు గూడా ఎలెక్ట్రిక్ ఇంజన్లను తగిల్చటం జరుగుతుంది.

ఢిల్లీ ప్రాంతంలో రద్దీ పెరుగుతుండడముతో ఆప్టేషన్ లో సౌకర్యాలను పెంచటం జరుగుతున్నది. గూడ్సుబళ్ళు ప్రయాణం చేయటానికిగాను ఢిల్లీ, న్యూఢిల్లీ పరిసరాలలో క్రొత్త మార్గాలను నిర్మిస్తున్నారు. ఇందుకుగాను యమునా నది మీద రెండో వంతెనను నిర్మిస్తారు.

మార్పుకోస్తాలో వేగా రామ్ మద్రాసు ట్రంక్ మార్గంమీద 650 కిలో మీటర్ల దూరం జంట మార్గాలను అప్పుడే ఏర్పాటుచేయడం అయింది. ఈ మార్గంలో మరికొంత దూరం జంట మార్గాలు ఏర్పాటుచేయటానికి అనుమతించారు. ఇందుకుగాను గోదావరిమీద రూ. 6.9 కోట్లఖర్చుతో రెండోరైలు వంతెనను నిర్మిస్తారు

దక్షిణ మండలంలో డీసిల్ రైలు బళ్లను ప్రవేశపెట్టటంవేగముగా కొనసాగుతున్నది. వచ్చేయేటికల్లా కొచ్చి నుకు సరకు రవాణాకు వీటిని ప్రవేశపెట్టడం జరుగగలదని తలంపు. విశాఖపట్టణం రేవుకు యేడాదికి సుమారు 6 మిలియన్ టన్నులు ఇనుము ఖనిజాన్ని చేరవేయటానికిగాను నిర్మించబడుతున్న కోటవలస-కైలడిల్లా రైలు మార్గ నిర్మాణం నిర్ణీత కార్యక్రమప్రకారంపూర్తి భాగమైంది. క్రొత్తగా నిర్మించబడిన బ్రాడ్ గేజ్ మార్గములో హాస్పేట్ నుంచి గుంటకల్ వరకు అప్పుడే ఇనుముఖనిజం రవాణా చేయబడుతున్నది. ఈసరుకును హుబ్లీకి చేరవ

నిజామాబాదు జిల్లాలో పంచాయతీ రాజ్యము

(గోలకొండ పత్రిక ప్రత్యేక ప్రతినిధి)

గత కొన్ని శతాబ్దముల నుండి జిల్లాయే, పరిపాలనా వ్యవస్థకువెన్నుముకగా యుంటున్నది. అది పరిపాలనా విధానాలను, ప్రణాళికలను రూపొందించుటలోను, వాటిని అమలు పరచుటలోను, కేంద్రముగా వెలయుచున్నది. 1959నవంబరు ఒకటవ తేదీన, పంచాయతీ రాజ్యము, ఆంధ్రప్రదేశ్‌లో స్థాపితమైనప్పటి నుండి, జిల్లా పరిపాలనా వ్యవస్థయందు, ఒక విప్లవాత్మక పరిణామము ప్రవేశపెట్టబడినది. అది ప్రజాస్వామ్య అధికార వికేంద్రీకరణను అమలు పరచుటలో ప్రారంభదశ మాత్రమే అయి యున్నది. సానిక ప్రజలకు, సానిక సంస్థలకు, ప్రభుత్వఅధికారములను సంక్రమింపజేయుట, మనకు కొత్తగా నూతన విషయముకాదు. క్రింది సాయిలలో అధికారమును వికేంద్రీకరించుటలోగల యుద్దేశము, అధికార తృష్ణ, అధికారవ్యామోహముగల సానిక నాయకులను, తృప్తిపరచుటకుగాక, వారికి పరిపాలనయందు అనుభవము సంపాదించు అవకాశమును, ప్రణాళికలను రూపొందించుటలోను, వాటిని అమలు పరచుటలోను, అభివృద్ధి కార్యకలాపములందు పాల్గొనుటలోను, అవకాశమును కల్పించుటయే ప్రధానోద్దేశము. ఇది నిజముగా శాసనాధికారరాష్ట్రమును, క్రియారూపముగా, సంక్షేమ రాష్ట్రముగా మార్పు చేయుటమైయున్నది. ఇదియుగాక పంచాయతీ రాజ్య స్థాపనవల్ల, సానిక నాయకత్వమును భిన్న భిన్న గ్రామాభివృద్ధి రంగములందు నిర్మాణము చేయుటలో పంచాయతీ రాజ్యం వాంఛనీయమైన సాధనముగా పరిగణింపవచ్చును. ఇప్పుడది 1952 అక్టోబరు 2 వ తేదీన మన దేశములో ప్రారంభించబడిన సామాజికాభివృద్ధి కార్యక్రమముల యొక్క ముఖ్యోద్దేశములలో ఒకటియై యున్నది.

1959 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితి మరియు జిల్లా పరిషత్తు చట్ట ప్రకారం 1959 డిసెంబరు ఒకటవ తేదీన మన రాష్ట్రమందలి ఇతర జిల్లాలతో పాటు ప్రజాస్వామ్య అధికార వికేంద్రీకరణ పద్ధతిని ఏడు పంచాయతీ సమితులను జిల్లా పరిషత్తును నిజామాబాదుజిల్లాలో కూడా స్థాపించుట ద్వారా ప్రవేశపెట్టబడినది.

తెలంగాణా మందలి జిల్లా లన్నిటిలోను నిజామాబాదు జిల్లా అద్వితీయమైనట్టి ఉత్కృష్ట సానము ఆక్రమించియున్నది. ఇది పరిమితమైనట్టి చిన్న జిల్లాగా యుండి, 1961 జనాభా లెక్కల ప్రకారం 928 గ్రామములలో 10, 21, 505 మంది జనాభా కలిగియుండి, 408 గ్రామ పంచాయతీలు, 9 పంచాయతీసమితులతో వర్ధిల్లుచున్నది.

ఉన్నత అధికార సంఘ సిఫార్సుల ననుసరించి ఈక్రింద పేర్కొనబడిన 9 పంచాయతీ సమితులు, మొత్తం జిల్లాలో 1-7-1964నుండి రూపొందించబడినవి.

ఆయా సమితుల్లోని పంచాయతీల సంఖ్య జనసంఖ్య నరుసక్రమముగా ఈ దిగువ ఇవ్వబడుతున్నాయి.

పంచాయతీ సమితి డిచ్‌పల్లి 61 1,47,754 మ్యునిసిపాలిటీయుమినహాయించి. 2. ఎడ్‌పల్లి 53-1,26401
3. బన్‌స్వాడా 43 – 99,647.
4. మద్‌నూర్ 35 – 73,722.
5. ఎల్లారెడ్డి 41 – 82,671
6. కామారెడ్డి 35 – 73,978.
7. దోమకొండ 36 – 82,311.
8. ఆర్‌మూర్ 55 - 1,22,804.
9. భీమగల్లు 47 – 98,657.

1959 డిసెంబరు ఒకటవ తేదీన, 28 మంది సభ్యులతో స్థాపించబడిన నిజామాబాదు జిలా పరిషత్తు, అధికార కాలవ్యవధి పూర్తియగుటచే 11-9-1964 వ తేదీన, అయిదు సంవత్సరములవరకు అధికారకాలవ్యవధికి సంబంధించిన ఎన్నికలు జరుపబడెను. నూతనవాయకత్వ, పంచాయతీలను, పంచాయతీ సమితులను, జిలా పరిషత్తును మరియొక అయిదు సంవత్సరముల వరకు, కొత్త కార్య నిర్వాహక వర్గము వచ్చెను. యథార్థముగా ఇది శుభసూచకము, గ్రామ పునరుద్ధరణయందు, అభిమానము. ఆసక్తి గలిగిన యువకులకు, ఈ సానిక సంస్థల ఎన్నికలు, సామాన్యముగా మంచి అవకాశమును గ్రామీణుల సేవచేయుటకుకలుగచేయుచున్నది. ఉత్కృష్టమైన, ప్రతిభావంతమైన సానిక నాయకత్వమును నిర్మించుటలోను ప్రజాస్వామ్యమును శక్తిమంతము చేయుటలోను తద్వారా కార్యదక్షత గలిగిన సమర్థులయిన నాయకులను తయారు చేసి వారి ద్వారా వాంఛనీయమైన సత్ఫలితములను సాధించ వచ్చును.

కంఠేశ్వరములో నాల్గు లక్షల రూపాయల వ్యయముతో కట్టబడిన దివ్యమైన నూతన భవనమునందు జిల్లా పరిషత్తు కార్యాలయము ఉంచబడినది. ఈ భవన మందలి సమావేశమందిరము అతి సుందరమైనది. ఈ సమావేశ మందిరము అధునాతన పద్ధతులతో చాలా అందముగా నిర్మించినారు. ఈ జిలా పరిషత్ సభ్యులు, ఈ జిలా వాసులయిన పది లక్షల మంది జనాభాకు సంబంధించిన ప్రతి సమస్యను కూలంకషముగా చర్చించి నిర్ణయములు చేయుదురు. నిజామాబాదు పట్టణములో ఈ దివ్య సుందర భవనమును సకాలములో అనేక కష్టాలను ఎదుర్కొని నిర్మాణము చేయించిన కీర్తి మొదటి జిలా పరిషత్ అధ్యక్షులయిన శ్రీ చౌటిపల్లి హనుమంతరెడ్డిగారికి చెందవలసి యున్నది. ఈ భవనమును అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్న శ్రీ సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు. భవన ప్రారంభోత్సవము రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ చేశారు. ఇప్పటిజిలాపరిషత్తు అధ్యక్షులయిన శ్రీ కె.ఆర్. రాజిరెడ్డి సెప్టెంబరు 11వ తేదీన అధికారమును చేబట్టిరి. వీరు జిలా పరిషత్తుకు అధ్యక్షులు కాకపూర్వము నిరాడంబరమైన కార్యకర్తగానే యుండి జిలా ప్రజలకు సేవ చేసిరి. ముఖ్యముగా కామారెడ్డి పట్టణమునకు 9 సంవత్సరములు పురపాలక సంఘాధ్యక్షులుగా ఉండి ఆ పట్టణవాసుల మన్ననలను అభిమానము చూరగొనిరి. వీరు నీతి, నిజాయితీగల వ్యాపారస్తులుగా కూడా ప్రసిద్ధి చెందియుండిరి. శ్రీ. బి. రాంచంద్రారెడ్డి సామాజిక కార్యకలాపాలను అమలు జరుపుటలో పంచాయత్ పరిపాలనలో అనుభవము కలిగిన కార్యదర్శిగా ఈ జిలా పరిషత్తుకు ఉన్నారు. ఈజిలా అన్ని రంగములలో అభివృద్ధి చెందగలదని చెప్పవచ్చును. ఈతను రాష్ట్రములోనేగాక ఇతర రాష్ట్రములందుకూడా పనిచేసి యుండిరి. ఈ జిలాపరిషత్తు యొక్క అనేక సమస్యలను సమర్థవంతంగాను పరిష్కరించుచున్నారనిచెప్పకతప్పదు ఈ జిలా యందలి ఉన్నత విద్య అతి వేగముగా అభివృద్ధి చెందుచున్నది. ఈ జిలా పరిషత్తు ఏర్పడకపూర్వము మొత్తము ఉన్నత, మాధ్యమిక పాఠశాలలు కలిసి 37 మాత్రమే యుండెడివి. ఇప్పుడు ఈ జిలాలో 700 మంది ఉపాధ్యాయులతో కూడిన మొత్తము 64 ఉన్నత మాధ్యమిక పాఠశాలలు కలవు. ఇదే విధముగా అనేక క్లిష్టమైన సానిక సమస్యలతో ముడిపడిన అభివృద్ధి కార్యకలాపములను ఈ జిలా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గారయిన శ్రీ ఎన్. రామచంద్రరావు అతి సమర్థతతో నిర్వహించుచున్నారు.

ఈ క్రింది పట్టికనుబట్టి, ఈ రంగంలో సాధింపబడిన అభివృద్ధిని గమనింపవచ్చును

క్రమ సంఖ్య	పథకము పేరు	కేటాయించిన డబ్బు	ఖర్చుచేసిన మొత్తండబ్బు	మొత్తము
1.	తెలంగాణా రీజినల్ ఫండు	24,75,493	16,36,562	54
2.	సుగర్‌కేన్ సెస్సు	21,28,751	13,57,918	58
3.	ఫేమిన్, రిలీఫ్ రోడ్డు వర్కు	6,00,000	6 లక్షలు	84
4.	గ్రామరోడ్డు ప్లాన్	2,41,550	1,10,040	52
5.	డిస్ట్రిక్ బోర్డు రోడ్లు	6,80,193	2,92,799	56
6.	గ్రామాభివృద్ధిరోడ్లు	16,776	15,882	14
7.	మేచింగు గ్రాంటు	21,500	18,796	14
8.	ఎల్. డి. వర్కు	4,43,809	3,42,688	187
9.	బావుల, సబ్సిడీస్కీం	4,55,000	4,52,000	550
10.	సాంఘిక, సంక్షేమ కార్యక్రమ పథకములు	6,87,705	6,01,884	
11.	మైనర్ ఇరిగేషన్			
	(1) మెయింటినెన్సు	5,48,000	4,95,921	729
	(2) రెస్టొరేషన్	7,53,000	6,89,654	815

ఈ జిలా ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయమై ఉన్నది; నిజాంసాగరు చెరువు క్రింద 2న్నర లక్షల ఎకరముల భూమి సక్రమముగా సాగుచేయబడి, తెలంగాణమునకు ఈ జిలా ధాన్యాగారముగా లేక (ధాన్యపు కొట్టుగా పేరొందినది. ఈ జిలా యందలి రైతులు తమ భూముల సత్తువను పెంపొందించుటకు 1961-62 సం॥ లో 20,500 టన్నులు, 1962-63 సం॥ లో 30,000 టన్నులు, 1963-64 సం॥ లో 32,163 టన్నులు ఎరువులను వాడకము చేసిఉన్నారు. ఈ సంవత్సరములో రైతులకు కావలసినంత ఎరువులను వ్యవసాయశాఖ అధికారులు అందించలేక పోయినారని తెలియుచున్నది.

జిలా పరిషత్ ప్రణాళికలు, కార్యక్రమములు, పరిషత్ సభ్యులచే ముందుగనే సామాన్య సమావేశములందు, స్థాయీ సంఘములందు చర్చించబడి, నిర్ణయింపబడును. అనధికార సభ్యులు అన్ని సమావేశములకు స్థాయీ సంఘ సమావేశములకు సక్రమముగా హాజరయి ఎంతో ఆసక్తితో అన్ని విషయములను చర్చించి ఏకగ్రీవముగా నిర్ణయించిరి.

జిలా పరిషత్ ఏర్పడిన నాటినుండి, అన్ని తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడుటయే సభ్యుల యొక్క సేవానిరతి, కార్యదక్షతను, చాటుచున్నది. కనుకనే ఈ జిలా ప్రజలు వారి ప్రతినిధులలోయున్న పరస్పరసహకారము, విశ్వాసమువలన ప్రజాస్వామ్యము బలపడి వర్ధిల్లును. ప్రజాస్వామ్య సాంప్రదాయములను ఆచారములను పోషించి స్వయంసహాయము, ఆత్మవిశ్వాసము మొదలగు సద్గుణములను అలవరచుకొని, గ్రామీణ ప్రాంతమందలి ప్రజల సాంఘిక, ఆర్థిక అభివృద్ధిని సాధించుటలో ఈ జిలా ఆదర్శప్రాయముగా, ముందడుగు వేయుచున్నదని నిస్సందేహముగా చెప్పవచ్చును.

తన కమలా తోటను చీడ పురుగుల నుండి రక్షించడానికి మహాజన్ తగు చర్యలు తీసుకుంటాడు. బోర్‌డో మిశ్రమము పట్టించివున్న చెట్లు వెనుకగా వున్నాయి.

కమలాతోట - కాసుల మూట

ఎం. జి. కామత్

శ్రీ దౌలత్ గాడి మహాజన్ అన్న రైతు నాగపూర్ జిలాకు చెందిన సవోనర్ జిల్లాకు ప్రాంతానికి చెందిన వాడు. అతడుదాదాపు పదిహేడేళ్ళ ముందు 143 కమలా మొక్కలను తీసుకొచ్చి తన తోటలో నాటాడు. ఈ నాడు ఆ తోట నుండి 115 బండ్ల నిండుగా నాగపూర్ కమలా ఫలాలు ఆ తోట నుండి బయటకు వెడుతున్నాయి. ఒక బండిలో 75 రూపాయల విలువచేసే 3000 కమలా పండ్లు పడతాయి. ఆరోజుకూ ఈరోజుకూ మధ్య కాలంలో దౌలత్ గాడి మహాజన్ కమలా తోట పెంపకం గురించి ఎన్నో విషయాలను తెలుసుకున్నాడు. కమలాలుగాని బత్తాయిలుగాని తోట వేయదలచుకున్న వారందరూ మహాజన్ మాటలు వినడం అవసరం.

"పండ్ల మొక్కలకు అత్యవసరమైన నాటి మీద డబ్బు వెచ్చించాలి. పండ్ల తోట పెంపకం వ్యాపారం వంటిది ఇదిమొదటి అంశం. రెండవ దేమిటంటే పండ్ల తోట గల రైతు అతిశ్రద్ధతో తిలకించాలి, ఆలకించాలి. తన మొక్కలి మీద ఎమయినా చీడపురుగులు దాడిచేశాయేమోనని కేయి కళ్ళతో చూస్తుంచాలి. అనుభవజ్ఞులయిన రైతులు చెప్పగల అమూల్యమైన సలహాలను విని గుర్తు చుకుని ఆచరించాలి" అంటాడు మహాజన్.

అతడు పైనవివరించిన విధంగా కృషి చేయబట్టే అతడి ప్రయత్నం సఫలమయి ది. విస్తరణ శాఖోద్యోగుల సలహా ప్రకారం- సారు, ఎరువులు వేయడం, నీరు పెట్టడం, చెట్ల రక్షణ- వంటి పనులన్నీ ఒక పద్ధతి ప్రకారం చేయడం నేర్చుకున్నాడు అతడు.

"బాఖార్" అన్న దంతి వంటి పని ముట్టుతో మహాజన్ తన తోట పైమట్టిని, మే, అక్టోబర్ల మధ్య ఆరు సార్లూ, డిసెంబరులో నాలుగు సార్లు లోతుగానూ తిరగవేస్తాడు. ఈ పండ్ల తోటను కలుపు మొక్క లేమీ లేకుండా శుభ్రంగా వుంచాలి, లేదా నేలలోని ఆహారాన్నంతా కలుపు మొక్కలు పీల్చుకుంటాయి. పండ్ల చెట్లు దెబ్బ తింటాయి.

చిన్నవీ పెద్దవీ కలిసి మహాజన్ తోటలో 820 చెట్లున్నాయి. వాటన్నిటికీ నీరు పెట్టి అతడు ఏడాది మీద క్రింది ఎరువులు వేసాడు.

పశువుల పెంట 15 బండ్లు
గొర్రెల పెంట 20 బండ్లు
ఎముకల పొడి 1110కిలోగ్రాములు
వేరుసెనగపిండి 372 ,,
ఆముదపుపిండి 372 ,,
సూపర్ ఫాస్ఫేట్ 10 సంచులు (ఒకొక్కటి 51 కి॥ గ్రాములు)
యూరియా 7 సంచులు (ఒకొక్కటి 50 కి॥ గ్రాములు)
అమ్మోనియంసల్ఫేట్ 8 సంచులు (ఒకొక్కటి 100 కి॥ గ్రా॥)
కేల్షియం అమ్మోనియం నైట్రేట్ 7 సంచులు (ఒకొక్కటి 28 కి॥ గ్రా॥)

ఈ ఎరువులు నేలలో కలిసిపోయేట్లు చేయడానికి అతడు "బాఖార్" ని వాడుతాడు.

"నా తోటలోని బావికి ఎలక్ట్రిక్ పంపును పెట్టించాను. ఇందుకు డబ్బు బాగానే ఖర్చయింది గాని, ఇప్పు నేను ఖర్చులేకుండా సులభంగా తోటకు నీరు పెట్టగల్గుతున్నాను" అన్నాడు మహాజన్.

ఎంత కష్టపడినా, ఏమిచేసినా చీడపురుగులూ తెగుళ్లూ పడి ఫలసాయాన్ని దోచుకుపోవచ్చును. కనుకనే ఈ విషయంలో అతిజాగ్రత్తగా వుండాలని మహాజన్ హెచ్చరిసాడు ఆకులను తినే పురుగు, "సిట్రెల్లా" ల బారి నుండి రక్షించడానికి అతడు తోటలోని చెట్లపై 0.02 శాతం ఎండ్రిన్ మందును అప్పుడప్పుడు చల్లుతుంటాడు. కాండపు బుక తెగులు (గమ్మోసిస్)ను నిరోధించడానికయి చెట్ల కాండముల మీద బోర్‌డో మిశ్రమాన్ని పట్టిస్తాడు.

కాని ఎంత ఆరోగ్యవంతమైన ఎటయినా కలకాలం నిలువవు కదా! అందువలననే దౌలత్‌గాడి మహాజన్ ఇపుడే 155 చిన్నకమలా మొక్కలను నాటాడు. ఇవుడు బాగా కాపు నిస్తున్న చెట్లు పెద్దవయి- కాపునివ్వడం మానబోయే సరికి- ఈ చిన్న మొక్కలు పెరిగి పెద్దవయి ఫలాలనిస్తాయి.

"కమలా పండ్ల తోట కమలా (వజాల) లగని వంటిది. శ్రమపడి పనిచేసితే కమలాలు మీద అవుతాయి" అంటాడు మహాజన్.

(ఎఫ్. ఐ. యు.)



ప్రఖ్యాత బ్రిటిష్ చెన్నిస్ ఆటగాడు మైక్‌సాంగ్‌స్టర్ (24.)

తోట బావికి, ఎలక్ట్రిక్ పంపు పెట్టించిన మహాజన్ (టోపీగల వ్యక్తి) విస్తరణశాఖోద్యోగులతో సంప్రతిస్తున్నాడు.

జంతువులు దారిని ఎలా తెలుసుకుంటాయి?

కకేషియన్ గొల్లకుక్క జాతికి చెందిన "సబల" అనే పెద్ద కుక్క ఒకటి జార్జియాలోని బిలిసి అనే వూళ్ళో నిపిసిస్తూవు డేది. సాంద్రో అనే ఒక సెకండ్ గ్రేడు విద్యార్థి దాని యజమాని,గురువు,మిత్రుడు. ఆ కుక్కను కకేషియా కొండలలోని గొర్రెల కాపరులకు అప్పగించ వలసినదిగా స్థానిక వ్యవసాయ క్షేత్ర ఏజెంటు ఆ కుటుంబ యజమానికి ఉత్తరవు పంపాడు. కకేషియన్ కుక్కలవున్న ప్రతీతి ఏమిటంటే మనిషి లేకపోయినా అవి గొర్రెల మందలను కాస్తూ వుంటాయి.

కకేషియా ప్రాంతం నుంచి ఒక ప్రధాన గొర్రెల కాపరి సబలను స్వయముగా తీసుకు పోవడానికి వచ్చాడు. ఎంతో కష్టంమీద అతడు ఆ కుక్కను ఆ బాలుని వద్ద నుంచి తీసుకుపోగలిగాడు. దాన్ని ఒక లారీలో పడవేసి, తలుపులు మూసివేసి కకేషియన్ పర్వత ప్రాంతానికి తీసుకుపోయాడు. అక్కడకు చేరి చేరగానే సబల ఎలాగో తన మెడకు కట్టిన తాడు విడిపించుకుని వారి చేతిలో నుంచి తప్పించుకు పారిపోయింది.

ఆ కుక్కకు, దాని యజమాని సాంద్రోకి మధ్య అనేక పర్వత శ్రేణులు లోయలు,కొండవాగులు వున్నాయి. అప్పుడా వాగులుపొంగి పొర్లుతున్నాయి. పైగా అక్కడి నుండి అనేక దారులున్నాయి. అందులో తన గ్రామానికి వెళ్ళే దారి ఏదో అది తెలుసుకోవాలి. ఆ కుక్కను తలుపులు మూసివున్న లారీలో తీసుకు వచ్చారు గనుక వచ్చేటప్పుడు అది తాను వచ్చిన దారిని చూసి వుండడానికి అవకాశములేదు. బద్దాన్నిబట్టిగాని, వాసనను బట్టిగాని గుర్తు పట్టుకోడానికి కూడా అవకాశం లేదు.

రెండురోజులతర్వాతతుష్కించి శరీరమంతటా గాయాలతో నిండిన సబల తన వూరికి చేరుకుని కంచెదూకి ఇంటిలో ప్రవేశించింది. ఇంటికి చేరుకోడానికి దానికి పట్టిన టైమునుబట్టి అది తనకు కొత్తదైనా దగ్గరదారిని సరియైనదారిని తెలుసుకుని వచ్చిందని అర్థం అవుతుంది. ఈ కుక్కనుగురించి చాలా మంది జార్జియా ప్రజలు కథలు చెప్పుకుంటారు.

పిల్లులతో ప్రయోగం

పెంపుడు జంతువులు తమ దారిని ఎలా తెలుసుకోగల్గుతాయి? ఈ సమస్య అనేక శతాబ్దాలుగా మానవుని మనస్సులోవుందని చెప్పడము అతిశయోక్తి కాజాలదు. ఆ జంతువులే ఆ సమస్యకు సమాధానము చెప్పాయి. ఎంతో స్పష్టంగాను, నిర్దుష్టంగా నూ కూడా చెప్పాయి. జార్జియన్ విజ్ఞాన శాస్త్ర పరిషత్తుకు చెందిన శరీర తత్వశాస్త్ర సంస్థలో పనిచేసే ప్రముఖ సోవియట్ శరీర శాస్త్రజ్ఞుడు ఎకడమీషియన్ ఐ. ఎస్. బెరితష్విలి యీ అద్భుతాన్ని తెలుసుకున్నాడు.

ఆ సంస్థ లేబొరేటరీలో ఒక పొడుగాటి హాలువుంది. ఆ హాలుకు ఒక చివరి గోడవద్ద ఒకబోనువుంది. పరిశోధకుడు పైగా సేయగానే ఆ బోను తలుపులు వాటంతటవే తెరుచుకుంటాయి ఆ బోనులో లియోవా అనే ఒక ఎర్రని పిల్లి వుంటుంది. ఒక నల్లని దళసరి గుడ్డతో దాని కళ్ళకు గంతలు కట్టబడివున్నాయి. వెల్తురు ఏ మాత్రము చొరబడటానికి వీలులేని విధంగా ఆ గంతలు కట్టబడ్డాయి.

బోను తలుపులు తెరుచుకోగానే లియోవా హుందాగా బోనులో నుంచి క్రిందికి దిగుతుంది అక్కడ నుంచి తిన్నగా ఆ హాలుకు మరో చివరవున్న తన ఆహారపు ప్లేటు దగ్గరకు వెళుతుంది. మధ్యలో కొన్ని తెరలు అడ్డం వున్నా వాటిని తప్పించుకుని, దగ్గర దారిన తన ఆహారం దగ్గరకు వెడుతుంది. అలా వెళ్ళేటప్పుడు ఆ తెరలకు రాసుకోకుండా నేర్పుగా వాటి పక్కనుంచి తప్పుకుని వెళుతుంది దానికి ఏమీ కనబడదనే విషయం మనం గుర్తించుకోవాలి.

ఈ ప్రయోగాలు జరపడానికి ముందు ఆ పిల్లికి కొంత శిక్షణ ఇవ్వబడింది. గంతలు కట్టడానికి ముందు అది ఒక పారి తన ఆహారపు పళ్ళెం దగ్గరకు పోయేదారిని చూసుకుంది. గంతలకు అలవాటు పడటానికి దానికి కొంత కాలము పట్టింది. ఇప్పుడు మాత్రం ఏమీ చూడకుండానే అది తన దారిని తెలుసుకో గలుగుతోంది.

ఈ చిన్న ప్రయోగం, జంతువులు భౌతిక శాస్త్రమును గురించి అంతకు ముందున్న కొన్ని పొరపాటు అభిప్రాయాలను పూర్తిగా మార్చివేస్తుంది. కళ్ళు కనబడకపోయినా అది తన పరిసరాలను ప్రతి చిన్న వివరంతో సహా తెలుసుకో గలిగి వుండాలి. అంటే అది తన గ్రహణ శక్తితోనేగాక భావనతో కూడ పనిచేయగలిగివుండాలి.

దీనినిబట్టి, జంతువులుఆలోచించగలవనే నిర్ణయానికి రావాలికదా! ఆలోచన అంటే ప్రాథమికమైన ఆలోచనే అనుకోండి.

అయినప్పటికీ, యీ ప్రయోగము, జంతువులలో దిక్కులను తెలుసుకో గలిగేట్లు చేసే బిస ఏమిటి అనే సమస్యకు కొంతవరకు మాత్రమే సమాధానం యిస్తుంది. జంతువు తన పరిసరాలలో దిక్కులను తెన్నులను తెలుసుకోగలిగే మాట నిజమే కాని కంటితోచూడ గలిగి నప్పుడేలవి ఆపనిచేయగలవు. అటువంటి "ప్రత్యేక జ్ఞానేంద్రియాల" సహాయం లేకుండా అవి ఆ పని ఎంత వరకు చేయగలవు అనే విషయమే మనకి కావాలి.

ఉత్తమ శ్రేణికి చెందిన జంతువులలోను, మనుష్యులలోను దిక్కులు తెన్నులను తెలుసుకోగల శక్తి ఎంత వుందో పూర్తిగా పరిశీలించబడిందని ఇటీవలి వరకూ భావింపబడేది. బహుశా మన పొరపాటులకు అదే కారణం కావచ్చు. ఈ భావంతోనే కొన్ని ముఖ్యమైన శాస్త్రీయ విషయాలు తెలుసుకోబడ కుండా వుండిపోతున్నాయి.

కుక్కలతో ప్రయోగం

జిల్దా అనే ఒక నల్లని కుక్క ప్రయోగశాలకు తీసుకురాబడింది. వెల్తురు జొరబడకుండా వుండే ఒక లోయోగ దాని తలకు తగిలించబడివుంది. జిల్దాఅంతకు ముందెప్పుడూ మా లేబొరేటరీని చూసివుండలేదు. అందుచేత అక్కడ ఏమీమి వున్నాయో దానికి తెలియదు. ఆకుక్కను తీసికెళ్ళి బోనులో పెట్టారు.

కొంతసేపు అయిన తరువాత దానిని ఎత్తుకుని, దూరాన వున్న ఆహారపు పళ్ళెం దగ్గరకు తీసుకుపోయారు. అది ఆహారాన్ని వాసన చూడగానే తినబోయింది, కాని అలా తిననివ్వకుండా దాన్ని తిరిగి బోలు బోనులో పెట్టేశారు. ఆ కుక్కను క్రింద నడిపించలేదు.

బహుశా వాసననుబట్టి అదిచారి తెలుసుకోగలదనుకున్నారు. కాని అది కూడా సరికాదని తేలింది. గాలి వీచకుండావుంటే, అవి 15-20 సెంటీమీటర్ల కంటె ఎక్కువ దూరాన వున్న ఆహారాన్ని కూడా తెలుసుకోలేవు. ఇది విపరీతంగానే కనబడవచ్చు. కాని నిజం.

మరింత జాగ్రత్త తీసుకోవడం కోసం ఆ కుక్కను బోనులోనుంచి బైటికి విడిచిపెట్టడానికి ముందు, లేబొరేటరీ నేల అంతా బెంజిన్ ప్రదావకంలో ముంచిన గుడ్డతోతుడిచారు. అలాచేసితే జిల్దాకుఆహారపు వాసన తెలియదు. ఆ తరువాత బోను తలుపు తెరువబడింది. జిల్దా బోనులో నుంచి బైటికి వచ్చింది. ఆశ్చర్యం ఏమంటే అది తిన్నగా ఆహారపు పళ్ళెం దగ్గరకు పోయింది.

మొదట చెప్పిన సబల అనే కుక్క చేసినపనినే ఆలేబొరేటరీలో చిన్న ఎత్తున చేశారన్న మాట. అందుచేత దారిని తెలుసుకోవడములో ప్రత్యేక జ్ఞానేంద్రియాలు ఏమీ పనిచేయవు. ఇది నిజంగా ఇంద్రజాలం కాదా? కాదనే చెప్పాలి. ఎందుకంటే మరికొన్నిరోజులు గడచిన తరువాతజిల్దాతో అదేప్రయోగము తిరిగి జరుపబడింది ఈ సారి ఆ కుక్క గందరగోళంలో పడినట్లు కనిపించింది. బోనులో నుంచి విడిచిపెట్టగానే అది ఆ గది అంతా అటూ ఇటూ తిరిగింది. గోడలకు, బల్లలకుగుద్దుకోసాగింది. పంజాతో, తల మీద వున్న ముసుగును తొలగించుకోడానికి ప్రయత్నించింది.

దారిని తెలుసుకోవడంలోగల రహస్యం

ఈసారి ఎందుకలా జరిగింది? జిల్దాలో వచ్చిన మార్పు ఏమిటి? దాని తెలుసుకోవానికి తోడ్పడే ఒక ప్రత్యేక అవయవం శస్త్రచికిత్స ద్వారా ఆ కుక్క శరీరం నుండి తొలగించబడింది. ఏమిటా ప్రత్యేక అవయవం?

ఉన్నత శ్రేణికి చెందిన జంతువులలో నూ, మనుష్యులలోనూ, లోపలి చెవిలో "లాబిరింత్ రిసెప్టర్" అనబడే ఒక అవయవం వుంటుంది. తమ శరీరము ఎక్కడ వున్నదీ అది వారికి తెలుపుతూవుంటుంది. అది ఒక డిస్సూచి యంత్రంలాంటిదని ఐ. ఎస్. బెరితష్విలి చేసిన ప్రయోగాలు రుజువు చేశాయి. కాని అది ఎల్లప్పుడూ నేత్రేంద్రియంతోనూ, శ్రవణేంద్రియంతోనూ కలిసి పనిచేస్తూ వుంటుంది. చెవిటి, మూగ పిల్లలుకంటితో చూకుకుండా ఏపనీ చేయజాలరు. వాని గుడ్డి వారిలో యీ లాబిరింత్ బాగా అభివృద్ధి చెంది వుంటుంది దాని మీద ఇంకా ప్రయోగాలు జరుప వలసి వుంది.

పైన వర్ణించిన ప్రయోగాలు లేబొరేటరీలో మాత్రమే జరుపబడ్డాయి. కాని సబల చేసిన ప్రయాణము చాలా దూర ప్రదేశాలకు సంబంధించిన విషయం. అది కొన్ని వేల కిలోమీటర్ల దూరం దారి తెలుసుకుంటూ ప్రయాణి చింది నా ఉద్దేశంలో ఇది దారిని తెలుసుకోగల శక్తి మీదనే గాక, దాని వెనుకనున్న ప్రేరేపణ శక్తి మీద కూడా ఆధారపడి వుంటుంది.

బొంబాయికి టాంజానియా అధ్యక్షుని రాక

న్యూఢిల్లీ, ఫిబ్ర 17

టాంజానియా ఐక్యరిపబ్లికన్ అధ్యక్షులు జూలియస్ కె. నైరెరె ఫిబ్రవరి 24 న బొంబాయి వస్తారు.

కరాచిను చివరిసారి ఆయన బొంబాయిలో అయిదు గంటలసేపు ఆగి తిరిగి తన ప్రయాణం కొనసాగిస్తారు.

జపాన్‌తో వ్యాపారం

రద్దుకు చైనా బెదరింపు

టోక్యో, ఫిబ్రవరి 17

జపాన్ నుంచి దిగుమతి కావల్సిన ఒక ఎరువుల ఫ్యాక్టరీ మాకు అక్కరలేదని కమ్యూనిస్టు చైనా చెప్పింది. జపాన్ యొక్క "చైనమస్యచైఖరే" దీనికి కారణమని చెప్పింది.

జపాన్ ప్రభుత్వ సహాయంతో నడుస్తున్న ఎగుమతి--దిగుమతి బ్యాంకు చైనాలో చేసే వ్యాపార వ్యవహారాలకు కావలసినడబ్బు పెట్టుబడిపెడితేనే తప్ప, ఇతర కంట్రాక్టులను కూడా రద్దుచేస్తానని చైనా బెదిరించింది.

జపాన్ ప్రభుత్వ వర్గాల్లో ఈ వార్య పెద్ద కలవరాన్ని రేపింది.

ఎగుమతి--దిగుమతి బాంకు వారే చైనా-జపాన్ వ్యాపారానికి పెట్టుబడి పెట్టాలనే వాదనను జపాన్ అంతర్జాతీయ వ్యాపారమంత్రివర్గం బలపరుస్తూంది. అయితే ప్రధానమంత్రి సాటో మాత్రం తనకు ముందున్న ప్రధాని ఇకెడా కొమింటాంగ్ చైకునాఇచ్చిన హామీలను అమలుపరచాలని పట్టుబడుతున్నారు.

రైల్వే శాఖ వార్షిక నివేదిక:

రవాణాసామర్థ్యం పెరుగుదలతో స్వయం సమృద్ధి సాధన

1959 - 60 వ సంవత్సరం తరాంత 1963 - 64 లోనే రైల్వేల రవాణా సామర్థ్యం. ముఖ్యంగా బొగ్గు,ఉక్కు, ముడి సరుకుల రవాణా సామర్థ్యము పాడకందార్లు అవసరాలను మించి వున్నదని భారత రైల్వేల వార్షిక నివేదికలో వెల్లడించబడింది. ఆ నివేదికలో యింకా యిలా వుంది:

సమీక్షా సంవత్సరంలో ప్రయాణికుల సంఖ్య, సరుకుల, రవాణా కిందటి సంవత్సరం కంటె కొంచెం పెరిగాయి. ప్రయాణికుల సంఖ్య 1962 - 63 లో 1750 మిలియన్‌లు కాగా, 1963 - 64 లో 1867 మిలియన్‌లకు అంటే నూటికి 6.74 వంతులు పెరిగింది. ప్రస్తుత ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలోనూ, ఈ వారు రైళ్ళలో కద్దీ 1960 - 61 నాటికంటె నూటికి 28.9 వంతులు ఇతర రైళ్లలో ప్రయాణికుల సంఖ్య నూటికి 8.9 వంతులూ పెరిగాయి.

రవాణా అయిన సరుకుల మొత్తం క్రిందటి సంవత్సరం 178.74 మిలియను టన్నులుకాగా సమీక్షా సంవత్సరంలో అంతకంటె 18.46 మిలియను టన్నులు యెక్కువ. ముఖ్యముగా బొగ్గు, యెగుమతి నిమిత్తం ఇనుప ఖనిజం రవాణా, ఉక్కు ఫ్యాక్టరీలకు ముడి సరుకుల రవాణా, ఉక్కు ఫ్యాక్టరీల నుంచి తయారైనరుకుల రవాణాలు పెరిగాయి. ఉక్కు ఫ్యాక్టరీల నుంచి, ఉక్కు ఫ్యాక్టరీలకు రవాణాలు, బొగ్గు శుద్ధి కేంద్రాల నుంచి, బొగ్గు గనులనుంచి బొగ్గురవాణా అవసరాల మేరకు నిర్వహించబడింది. ఆ దనవు సరుకుల రవాణా 17 మిలియను టన్నులు వుంటుందనుకున్నారు గాని అది 15 మిలియను టన్నులకు తగ్గింది. సమీక్షా సంవత్సరంలో ఆయవ్యయాల నిష్పత్తి నూటికి 74 - 70 వంతులుగా వుంది. రవాణావల్ల వచ్చినఆదాయం రూ॥ 682.21కోట్లు. ఇది 1962-63వ సంవత్సరపు మొత్తంకంటె రూ॥65.42 కోట్లు యెక్కువ. ఈ సంవత్సరంలో నిర్వహణవ్యయం రూ॥ 892.18కోట్లు. సాధారణ రివిన్యూ కాతాకు వాటా క్రింద యిచ్చిన రూ॥ 83-45 కోట్లు. యితర అన్ని ఖర్చులూ పోను ఈ సంవత్సరపు నికరపు మిగులు రూ॥ 49.24 కోట్లు.

కొన్ని మార్గాలు

సమీక్షా సంవత్సరములో, 407 కిలో మీటర్ల మొత్తంపొడవుగల కొత్త రైలు మార్గాలు యీ సంవత్సరంలో రాకపోకలకు తెరువబడ్డాయి. ప్రస్తుత ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలోనూ రాకపోకలకు తెరువబడిన రైలు మార్గాల మొత్తంపొడవు 1687 కిలో మీటర్లు, మరో 2206 కిలోమీటర్ల రైలు మార్గాలు నిర్మాణములో వున్నాయి. మరో 1455 కిలోమీటర్ల పొడవుగల రైలుమార్గం నిర్మాణము విషయంలో సర్వేలుజరపడానికి అనుమతించబడింది. సమీక్షా సంవత్సరంలో తూర్పు, ఆగ్నేయ రైల్వేలలో 189 కిలోమీటర్ల మార్గం మీద విద్యుచ్ఛక్తి రైళ్ళు నడపడానికి ఏర్పాట్లు జరిగాయి.

ఉత్పత్తి కృషి

చిత్తరంజన్ రైలింజన్‌ల కర్మాగారం 1963 నవంబరులో సరుకుల బండికి తొలి ఎసివిద్యుచ్ఛక్తి ఇంజనును ఉత్పత్తి చేసింది. ఆ ఫ్యాక్టరీలో సగటున నెలకు 14 అవిరి ఇంజన్‌లు తయారుచేయబడుతున్నాయి. ఆ ఫ్యాక్టరీ ఇప్పటికి 1691 అవిరి ఇంజన్‌లను ఉత్పత్తి చేసింది. వారణాసిలోని డీసెల్ ఇంజన్‌లఉత్పత్తి కర్మాగారం, 1964 మార్చి ఆఖరుకు నాలుగు డీసెల్ ఇంజన్‌లను పూర్తి చేసింది. తాతా ఇంజినీరింగు, రైలింజన్‌ల ఫ్యాక్టరీ సమీక్షా సంవత్సరంలో 66 మీటరు గేజి ఇంజన్‌లను ఉత్పత్తి చేసింది. ఈ ఫ్యాక్టరీ క్రిందటి సంవత్సరం 68 మీటరు గేజి ఇంజన్‌లను తయారు చేసింది.

పెరంబూరులోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ శాశ్వత స్థాయిలో ఉత్పత్తి శాఖ నెలకొల్పడం జరిగింది. సంవత్సరం ఆఖరుకు నెలకు 50 రైలు పెట్టెలను తయారు చేస్తున్నది.

రైల్వే స్టోర్సు విషయములో దేశీయ సరుకులను యెక్కువగా ఖరీదు చేయడంతో, ఈ రంగములో స్వయం సమృద్ధిని సాధించినదని చెప్పవచ్చు. సమీక్షా సంవత్సరంలో రూ॥ 252 కోట్లరూపాయల స్టోర్సు దేశంలోనే ఖరీదుచేశారు. 1962 - 63 లో ఆ విధంగా ఖరీదు చేసిన స్టోర్సు విలువకంటె ఇది రూ॥ 28 కోట్లు ఎక్కువ.

యెగుమతుల పెంపుదల

ఎగుమతులను ప్రోత్సహించడానికి 1962 - 63 ఆఖరు నుంచి 60 సరుకుల విషయంలో రవాణా రేటు ముందరా యిస్తున్నారు. ఇప్పుడు వాటిలో 12 సరుకులకు నూటికి 12 నుంచి 50 వంతులు ముందరా సౌకర్యం కల్పించబడింది. మాంగనీసు ఖనిజం ఎగుమతికి రవాణా రేట్లు 1963 ఏప్రిల్ 1 వ తేదీనుంచిమార్చుచేయబడ్డాయి. 1964 జనవరి నుంచి 65 సరుకులపై నూటికి 25 వంతులు ముందరా యిస్తున్నారు రేవులనుంచి 100 కిలో మీటర్లకు పైగా దూరం కల స్టేషన్‌లనుంచి రవాణా అయ్యే ఇంజినీరింగు సరుకులకు పై సౌకర్యం వర్తిస్తుంది.

ప్రయాణికుల సౌకర్యాలు

సమీక్షా సంవత్సరంలో ప్రయాణికులకు సౌకర్యాల కల్పనకు రూ॥ 2.87 కోట్లు ఖర్చయినాయి. మూడవ తరగతి రైలుపెట్టెలలో పడకసౌకర్యాలు మధ్య 5 జతల రైళ్ళకు విస్తరింపచేశారు. ప్రాడుగేజి రైళ్ళలో రెండు జతల రైళ్ళలోని రెండవ తరగతిపెట్టెలలో పడక సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

ప్రయాణికుల విపరీతరద్దీని తగ్గించడానికి కొత్తరైళ్ళను ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రైళ్ళలోకొన్నింటి ప్రయాణ దూరం హెచ్చించారు. వేసవిలోనూ, పెళ్ళిళ్ల కాలంలోనూ, పండుగ ఉత్సవాలప్పుడూ ప్రత్యేక రైళ్లు నడిపారు.

సిబ్బంది సంక్షేమం

భారత రైల్వేల సిబ్బంది సంఖ్య నూటికి 4.86 వంతులు పెరిగింది. సమీక్షా సంవత్సరంలో 14,704 రకరకాల వసతులు నిర్మించబడ్డాయి. వైద్య, ఆరోగ్య సౌకర్యాలు పెంపొందించబడ్డాయి. సంవత్సరం ఆఖరుకు 86 ఆస్పత్రులు, 544 ఆరోగ్య యూనిట్లూ వున్నాయి. రైల్వే ఆస్పత్రులు, ఆరోగ్య కేంద్రాలలోని పడకల మొత్తం సంఖ్య 1962 - 63 లో 9.54 కాగా, ఈ సంవత్సరం ఆఖరుకు 7,526 కు పెరిగింది.

ఫిబ్రవరి 18:

స్వతంత్ర దేశంగా గాంబియా అవతరణ

గాంబియా జనాభా 8,16,000. 16వ శతాబ్దంనుంచీ బ్రిటన్‌తో సంబంధం ఉన్నది ఈ దేశానికి. బ్రిటిష్ రాష్ట్రమే దేశానికి కూడా రాజధాని ఉండే పద్ధతి రాజ్యాంగం తన దేశానికి కావాలని గాంబియా ప్రజాప్రతినిధులసభ కోరి ఉండేది. కామన్ వెల్త్‌లో సభ్యత్వం పొందవలెననుకుంటున్నది ఈ దేశం ఈ కోరికను కామన్ వెల్త్‌లోని ఇతర ప్రభుత్వాలకు తెలియజేస్తానని వాగ్దానం చేసినది బ్రిటన్.

పొరుగుదేశం సెనెగల్‌తో కలవాలా? వద్దా? అనే సమస్యను స్వాతంత్ర్యం లభించిన తరువాత గాంబియా యే నిర్ణయించుకొనవలసి ఉంటుంది. దేశరక్షణ, విదేశ వ్యవహారాలలో ముసాయిదా ఒప్పందాలను గురించి సెనెగల్‌తో మంతనాలు ఇప్పటికే ప్రారంభించినది గాంబియా.

స్వతంత్ర గాంబియా రాజ్యాంగం ఇప్పుడు అమలులోఉన్న రాజ్యాంగం పద్ధతిలోనే ఉంటుంది. ఆతోధిక ప్రాథమిక హక్కులనూ, పార్లమెంటరీ, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కొత్త నిబంధనలనూ, న్యాయస్థానాలకు సంబంధించిన కొత్తనిబంధనలనూ చేర్చుతారు. పౌరసత్వం, వయోజన వోటింగ్‌హక్కు, ఆదిమజాతుల నాయకత్వం పరిరక్షణకు సంబంధించిన నిబంధనలు కూడా ఉంటవి స్వతంత్ర రాజ్యాంగంలో.

ప్రాతినిధ్య పద్ధతి

గాంబియా అంతటలోనూ ప్రాతినిధ్య పరిపాలనా విధానాన్ని అమలు జరిపే అంశం గురించి 1958 సమావేశంలో చర్చించినారు. మూడు రాజకీయ పక్షాల ప్రతినిధులూ, ప్రొటెక్టరేట్‌లోని ఆదిమజాతుల అధిపతులు 35 గురూ పాల్గొన్నారు సమావేశంలో. గాంబియా నలికి రెండువైపులా ఉన్న ప్రాంతం గాంబియా ప్రొటెక్టరేట్.

గాంబియా అంతా ఒకే ఒక దేశమని ఆదిమజాతుల నాయకులంగీకరించినారు అప్పుడు. కానీ దేశమంతటా ఒకే ఒక పద్ధతి ఎన్నికలు జరిపే ప్రతిపాదనపట్ల అంత ఉత్సాహం చూపలేదు. గ్రామీణ ప్రాంతాల సమస్యలకు పట్టణాల సమస్యలకు వేర్వేరు పరిష్కారాలవసరమన్నారు. ప్రొటెక్టరేట్‌లో జన్మించిన వారికి మాత్రమే ఆ ప్రాంత ఎన్నికల అభ్యర్థులుగా నిలబెట్టే ఏర్పాటును సాధించుకున్నారు. ఆదిమజాతుల నాయకులకోసం ఎనిమిది స్థానాలను ప్రత్యేకించే సౌకర్యాన్ని కూడా సాధించుకున్నారు.

ఆ పద్ధతిలో ఎన్నికలు 1963 మేలో జరిగినవి. ప్రొటెక్టరేట్‌లో శ్రీ డి. కె. జవారా నాయకత్వంలోని పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ అధిక స్థానాలను గెలుచుకున్నది. కాలనీలో శ్రీ పి. ఎస్. ఎన్‌జీ నాయకత్వంలోని యునైటెడ్ పార్టీకి అధిక స్థానాలు లభించినవి. వివిధ పక్షాల మధ్యా మంతనాల తరువాత 1961 మార్చిలో శ్రీ ఎన్‌జీ ముఖ్యమంత్రిగా నియమితులైనారు.

స్వపరిపాలన

దేశ పరిపాలనాధికారాలన్నింటినీ గాంబియా ప్రతినిధులకు లభింపచేసే రాజ్యాంగము గురించి 1961 ఆగస్టులో మరో సమావేశం జరిగినది. ప్రొటెక్టోరేట్‌లో నియోజకవర్గాలను 12 నుంచి 25కు పెంచినారు, ఎన్నుకోవలసిన ఆదిమజాతి నాయకుల ప్రతినిధుల సంఖ్యను బాలుగింటికి తగ్గించినారు. ఆదిమజాతి నాయకులతో ప్రత్యేక శాసనసభను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను తోసివేసినది సమావేశం.

కార్యనిర్వహణ మండలికి అధ్యక్షుడు గవర్నరు- ప్రధాన మంత్రి ఎనిమిదిమంది మంత్రులూ సభ్యులు. స్వాతంత్ర్యం లభించే వరకూ దేశరక్షణ, విదేశ వ్యవహారాలూ, దేశములో శాంతి భద్రతలూ గవర్నర్ బాధ్యత.

ఈ కొత్త రాజ్యాంగము ప్రకారం ఎన్నికలు 1962 మేలో జరిగినవి. పీపుల్స్ ప్రోగ్రెసివ్ పార్టీ గెలుచుకున్నది. అధికాధిక స్థానాలను శ్రీ జవారా మొదటి ప్రధాన మంత్రి అయినారు. పూర్తి స్వపరిపాలన అక్టోబర్ 4వ అమలులోనికి వచ్చినది. ఎన్నికలు చెల్లవని శ్రీ ఎన్ జీ నవాలు చేసినారు. పశ్చిమ ఆఫ్రికా అప్పీళ్ళ న్యాయస్థానం వారికి అనుకూలముగా తీర్పునిచ్చినది. కానీ ఎన్నికలు సక్రమమేనని ఆర్డర్ ఇన్ కౌన్సిల్ ధృవపరచినది.

చిక్కు సమస్యలు

చాలా చిన్న దేశం గాంబియా! జనాభా 8,16,000లు మాత్రమే. ఆయవ్యయాలు యెన్నడూ సరితూగవు. మరి స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొనడములో ఇట్టి దేశం పలు చిక్కులను యెదుర్కొనడం సహజమే కదా! గాంబియా చుట్టూ సెనెగల్ భూభాగాలు. ఆదేశ ప్రజలతో గాంబియా ప్రజలకుచాలాసంబంధాలుఉన్నవి

ఈ రెండు దేశాల మధ్య సన్నిహిత సహకారం విషయమై చాలా ఏకీభావం ఉన్నది అయితే రెండు దేశాలనూ కలిపి సెనెగాంబియా అని ఏర్పాటు చెయ్యాలనే వారికీ, గాంబియా ప్రత్యేకతనూ ఇంగ్లీష్ భాషనూ, బ్రిటన్‌తో సంబంధాలనూ ఇక ముందు కూడా అట్టిపెట్టకోవాలనే వారికీ చాలా అభిప్రాయ భేదాలున్నాయి,

ఉభయ దేశాలకూ సంబంధించిన సమస్యల పరిశీలనకువిశేషించి రవాణా సౌకర్యాలకు సంబంధించిన సమస్యల పరిశీలనకు ఉభయదేశాల మంత్రులతో స్థాయీ సంఘము 1961 మేలో ఏర్పడినది గాంబియామంత్రులు 1962 నవంబరులో దాకార్‌కువెళ్ళివచ్చినారు,తమ ఉభయ దేశాల మధ్య ఎట్టి సహకారం వాంఛనీయమో సూచించే నిమిత్తం నిపుణుల సంఘాన్ని పంపవలసినదిగా ఐక్యరాజ్య సమితిని సెనెగల్,గాంబియాప్రభుత్వాలు కోరినవి.

నిపుణుల సంఘం నివేదికను 1964 జూన్‌లో గాంబియా ప్రభుత్వం ప్రకటించినది గాంబియాకు స్వాతంత్ర్యం లభించిన తరువాత సాధ్యమైనంతత్వరలో యీ అంశం గురించి ఉభయ ప్రభుత్వాలూ మంతనాలు ప్రారంభించాలని ఆ సంఘం సూచించినది.

గాంబియా ప్రజల హక్కులకు ప్రత్యేక రక్షణలతో సెనెగల్‌లో భాగముగా కలిసి పోవచ్చు గాంబియా, లేదా రెండు దేశాలూ కలిసి సమాఖ్యగా ఏర్పడవచ్చు మూడో పద్ధతి రెండిటిలో ఏదేశమూ తన సార్వభౌమత్వాన్ని కించ పరచుకోనవసరంలేని ఎన్‌లెటి 'సంబంధం.

వీటిలో మొదటి ఏర్పాటునూ, మూడో ఏర్పాటునూ తోసేశారు పెద్దలు. సమాఖ్య ఏర్పాటు సమంజసంగా ఉంటుందన్నారు. అంచలంచలుగా సమాఖ్య రూపొందవలెనన్నారు.

ఎల్, పి. మాయిర్

మా సినీమా ప్రతినిధి

విదేశాలకు పంపదగిన చిత్రాలు నిర్మించాలి

1967 నాటికి చలన చిత్రాల ఎగుమతి ద్వారా భారత దేశానికి పదికోట్ల విదేశీ మారక ద్రవ్యం లభింపజేయడానికి కేంద్ర వాణిజ్యశాఖ సంసిద్ధతను చూపుతున్నది. ఈ అవకాశాన్ని వినియోగించుకొని విదేశీ ప్రేక్షకులను ఆకర్షించగల ఉత్తమ చిత్రాలను తయారుచేయడానికి ప్రతి చిత్ర నిర్మాణ సంస్థా తమ బడ్జెటులో కొంత కేటాయించుకోడం ధర్మం.

ఇన్నాళ్లుగా అనేక అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల విశేషాలు గమనిస్తున్నాం, మనదేశంలో మొన్న మొన్న జరిగిన చలనచిత్రోత్సవాల ఫలితాలు చూశాం. వీటన్నింటినిబట్టి తేలేది ఒక్కటే-అంతర్జాతీయ ప్రేక్షకులకు నచ్చుతున్న చిత్రాలు బిగ్ బడ్జెట్ చిత్రాలుకావు, కేవలం అతిసహజ దృక్పథంతో వాస్తవానుకరణలులేని దేశీయ సమస్యా చిత్రాలు; రకరకాల వినోదచిత్రాలుకావు మంచి కథా బలమున్నదే తెలుపు-నలుపు చిత్రాలు; నృత్యాలు సంగీతాల అనవసర ఘట్టాల మసాలాచిత్రాలుకావు, ఉత్తమమైన సాంకేతిక విలువలు ప్రయోగాత్మక లక్ష్యాలు నటనావకాశాలు కల ఉన్నత స్థాయి నేటి మెంటల్ చిత్రాలు

నిజానికి మనదేశంలో ఇటువంటి అంతర్జాతీయ విలువలుగల చిత్రాలు చాల తక్కువ.

మనదేశంలో తీస్తున్న చిత్రాల్లో ఎక్కువభాగం ప్రజాజీవితాలకు సుదూరమైన వినోదవిలాసాలను చూపించి ఒక్క రెండు గంటల వినోదంతర్వాత అటువంటి జీవితమనకు లేదే అనే దిగ్భ్రమనిరాశను తత్పలితంగా ప్రేక్షకుల్లో నేరవాంఛను ప్రబోధించడానికి పరోక్షంగా తోడ్పడుతున్నాయేగాని నిత్యజీవిత సమస్యల్ని నిష్కర్షగా చిత్రించి ప్రజల్లో ఆ సమస్యాపరిష్కారోన్ముఖతనుగాని ధనిక వర్గాల్లో ప్రజాసమస్యల పట్ల సానుభూతిదృక్పథాన్నిగాని పెంచడానికిపమాత్రంపనికిరావడం లేదు.

మనదేశమంటే విదేశస్తులకుతెలిసిన వ్యక్తులు ఇరువురే ఇరువురు- ఒకరు సత్యజిత్ రే రెండోవారు పద్మభూషణ సత్యజిత్ రాయ్, కమర్షియల్ విలువలతో చిత్రాలుతీస్తే అవి ఎగుమతులకు పనికిరావని విదేశీ విమర్శకులు విదేశీ అభిరుచులను బట్టిగాని, మనదేశములోనయినా మెట్రో పాలిటన్ ప్రేక్షకుల అభిరుచులను బట్టిగాని ఇప్పటికే సుస్పష్టమౌతున్నది. కాకపోతే అలతలు వెచ్చించితీసే చిత్రానికి మళ్ళీ అలతలు రావడంకోసం జనసామాన్యానికి సన్నిహితంగా పోవడం తప్పదనే సూచుచూపి వైవిధ్యలేని ఘాటు ఆకర్షణలమసాలా చిత్రాలవైపు. అతలను కోట్లకు పెంచవలసివచ్చే బాట్ డోర్ దృశ్యాల రంగుల చిత్రాలవైపు మనహీరో దృష్టి మళ్ళించుకొని మనదేశ పరిస్థితుల్ని ప్రజలపట్ల కళాకారులకుగల బాధ్యతలను విస్మరించి విలైన చిత్రాలు అధికసంఖ్యలో తీస్తున్నారు. అతలు వెచ్చించినప్పటికీ ఇటువంటి చిత్రలేవి విదేశీయుల మెప్పునుగాని మేధావుల మెప్పునుగాని పొందడం లేదు. మనదేశంలో తీస్తున్న చిత్రాల్లో 10 శాతం కూడా విదేశీ ద్రవ్యాన్ని ఆర్జించి పెడుతాయన్ననమ్మకంగట్టిగా లేదు విదేశీద్రవ్యాన్ని ఆర్జించిపెట్టగలది ఇప్పటివరకూ ఒక్క బెంగాల్, అతర్వాత ప్రయోగాత్మకతలో చెప్పుకో దగ్గ స్థాయికి వస్తున్నది. తమిళనాడు (శ్రీధర్, గోపాలకృష్ణన్, జయకాంతన్ మున్నగువారు.) వినోద ప్రాయచిత్రాల ముమ్మర మధ్యనుండే ఉన్నత స్థాయిచిత్రాలనిర్మాణంకూడా క్రమంగా పుంజుకోవాలి, కమర్షియల్ విలువలతో గ్రామాలకోసం తీసే చిత్రాలు తీస్తూనే క్లాస్ ప్రేక్షకులను, విదేశీ మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రతి సంస్థా కనీసం ఒకొక్క ప్రయోగాత్మక చిత్రాన్నయినా తీస్తే ప్రజాభిరుచి స్థాయిని పెంచడానికి విదేశీ ద్రవ్యార్జనకు తోడ్పాటు కాగలదు.

'తేనెమనసులు' బాట్ డోర్స్

కాబూమూవీస్ వారి సంచలన చిత్రం "తేనెమనసులు" యూనిట్ ఈనెల 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు హైదరాబాదులో కొన్ని బాట్ డోర్ దృశ్యాలు చిత్రీకరించారు. డ్రిల్లు దృశ్యాలు, రోడ్డుమీద స్టూటర్లు. ఇతర శకటాలపై ఆర్టిస్టుల ప్రయాణ దృశ్యాలు కొన్నితీశారు. ఈ షెడ్యూలులో జయశ్రీతో చిత్రీకరించదలిచిన నృత్యనన్నివేశం మార్చి నెలకు మార్చినట్లు తెలుస్తున్నది. ఈ నృత్యగీతాన్ని దాశరథి శృంగారమయంగా వ్రాశారు. 12 మంది నూతన నటీనటులతో శ్రీ ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వాన శ్రీ కె. వి. మహదేవన్ సంగీతంతో, ఆత్రేయ సంభాషణలతో తయారవుతున్న ఈ చిత్రం శ్రీ ఫిలిం ద్వారా ఏప్రిల్‌లో విడుదలకాగలదని తెలుస్తున్నది. నిర్మాత శ్రీ సి. సుందరం.

మధువారి సాహసిక జానపదం

మధుపిక్చర్స్ కృష్ణకుమారి-కాంతారావు జంటలో అతి చిత్ర విచిత్ర సాహస సంఘర్షణల మలుపులతో శ్రీ విఠలాచార్య దర్శకత్వాన నిర్మిస్తున్న సరికొత్త సాహసిక జానపద చిత్రం షెడ్యూళ్ళు మళ్ళీ ఫిబ్రవరి ఆఖరు వారంలో కొనసాగుతాయి. గడచిన షెడ్యూలులో ఆకాశమంత ఎత్తున లేస్తున్న మడల మధ్య హీరో కాంతారావు-నెల్లూరుకాంతారావుతో యుద్ధాలుచేసిన ఘట్టాలు చిత్రీకరించారు. తెలుగు చిత్రాల్లో అపూర్వమనిపించే వైభవాన్ని ఈ చిత్ర యుద్ధాలను చిత్రీకరించడానికి శ్రీ విఠలాచార్య శ్రద్ధవహిస్తున్నారు. దాశరథి, సి. నారాయణరెడ్డి వ్రాసిన గీతాలకు శ్రీ కోదండపాణి బాణీలు కూరుస్తున్నారు. తారాబలం: రాజనాల, బాలకృష్ణ, సూర్యకళ, ముక్కామల, సత్యనారాయణ, విజయ. సంభాషణలు శ్రీ జి. కృష్ణమూర్తి నిర్మాత శ్రీ మల్లికార్జునరావు. విడుదల నవయుగ.

తోడు-నీడ

తమిళంలో విజయవంతమైన 'కర్పగం' చిత్రాన్ని శ్రీ ఆదుర్తి దర్శకత్వాన విజయభట్ మూవీస్ వారు 'తోడు-నీడ'గా నిర్మిస్తూ ఇప్పటికి సగం చిత్రం పైగా పూర్తిచేశారు ఇందులో భానుమతి, ఎన్. టి. రామారావుకు రెండో భార్యగా నటిస్తున్నది. జమున ఈ చిత్రములో చనిపోయిన మొదటి భార్య. ఇందులో (శృంగార) నిరంతరత్రయం భార్యాభర్తలమధ్య చనిపోయిన తొలి భార్య ఛాయామధ్య అల్లబిడిందన్నమాట భానుమతి స్వయంగా మూడు పాటలు పాడుతుంది. ఒకటి రికార్డయింది. రెండోది వచ్చే నెలలో రికార్డవుతుంది. సంగీతం శ్రీ కె. వి. మహదేవన్. సంభాషణలు జూనియర్ సముద్రాల. తారాగణములో ఇరికా ఎస్.వి. రంగారావు, రామకృష్ణ, నాగయ్య, బేబీ పకీల, నాగభూషణం, రమణారెడ్డి, కాంతారావు కూడా నటిస్తున్నారు. నిర్మాతలు శ్రీ ఎన్. ఎన్. భట్, శ్రీ ఎ. రామిరెడ్డి.

సురేశ్ చిత్రం

సురేశ్ పిక్చర్స్ వారు ప్రారంభించిన జానపద చిత్రానికి శ్రీ ఎం. వేణు బాణీలతో మూడు పాటలు రికార్డయ్యాయి. ఒక పాటను కాంతారావు-రాజశ్రీల శృంగార యుగళ గీతముగాను చిత్రీకరించారు. ఈ రెటిని ఆరుద్ర వ్రాశారు. దాశరథి వ్రాసిన మూడోపాటను నాగకన్యగా పటంచే ఎల్. విజయలక్ష్మితో చిత్రీకరిస్తారు. రాజనాల, బాలకృష్ణ, పద్మనాభం, శ్రీ వి. ఎస్. శర్మ, సురభి బాలసరస్వతి కూడానటిస్తున్న ఈచిత్రం రచన జూనియర్ సముద్రాల. దర్శకత్వాన శ్రీ సి.ఎస్. రావు నిర్వహిస్తున్నారు. నిర్మాత శ్రీ జి. రామానాయుడు.

శివశక్తి జానపదం

శివశక్తి మూవీస్ వారు నూతనరచయిత శ్రీ అమరి నరసి హనూరి కథా-సంభాషణలతో శ్రీ ఎస్.ఆర్. శర్మ దర్శకత్వాన తీస్తున్న అధునాతన జానపదచిత్రంలో కాంతారావు, రాజశ్రీ, సి. నాగభూషణం, వాణిశ్రీ, రాజబాబు, దేవకి (నూతననటి), ఎ.వి. సుబ్బారావు (జూ). ఉదయలక్ష్మి (నూతననటి), నటిస్తున్నారు. కోదండపాణి వరసలు కూరుస్తున్న ఈ చిత్రం కోసం శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి, శ్రీ ముళ్ళపూడి వెంకటరమణపాటలు వ్రాస్తున్నారు. నూతన నటి దేవికితో ఒక ఆటవిక నృత్యం 'చిక్కెనయ్య చిలక' అనే గీతంతోను, మరో జోల పాట 'రేయెల్ల వెన్నెల్లు' అనే గీతం రాజశ్రీతోను చిత్రీకరిస్తారు. 'తెలుసో యేమో', 'కదలే నీడలు' గీతాలు రాజశ్రీతో చిత్రీకరణకు ముళ్ళపూడి వ్రాసినవి. ఈ స్టిండియా ఫిలింకం పెనీ ద్వారా విడుదలయ్యే ఈ చిత్రం ఎగ్జిక్యూటివ్ నిర్మాత శ్రీ డి. వి. నారాయణ.

గ్రామ దేవతలు

సుగంధి పిక్చర్స్‌వారి తొలిసాంఘిక చిత్రం "గ్రామ దేవతలు" షూటింగ్ మళ్ళీమార్చినెల్లో ప్రారంభంకాగలదని తెలుస్తున్నది. శ్రీ పాలగుమ్మి పద్మరాజు కథను కొంతపరిష్కరించేసి సంభాషణల రచనను కిందటి నెలలో పూర్తిచేశారు. మార్చి నెలలో మదనపల్లెలోను, హైదరాబాదులోను షెడ్యూళ్ళలోను చిత్రీకరణలు సాగించుకొని ఏప్రిల్‌లో సెన్సార్‌కు వెళ్ళాలని తలపోస్తున్నారు. శ్రీ సి.ఎస్. రావు దర్శకత్వాన తయారయ్యే ఈ చిత్రంలో కృష్ణకుమారిని కూడా బుక్ చేశారు ఉషాకుమారి అను నూతననటి కూడా పరిచయమవుతుంది. జగ్గయ్య, ధూళిపాళ, చలం, రాజనులోచన, అల్లు రామలింగయ్య మున్నగువారు నటిస్తున్నారు. నిర్మాతలు బాబుఅడ్‌బాబు.

అరణ్యంలో ప్రేమ

వీనస్ పిక్చర్ వారు శ్రీ టి. ప్రకాశరావు దర్శకత్వాన హిందీలో రంగుల్లో తీస్తున్న చిత్రానికిగాను ఈ మధ్య ఉదక మండలంలోను, కూనూరు జలపాతంవద్ద కొన్ని ప్రేమ ఘట్టాలు చిత్రీకరించారు. రాజేంద్రకుమార్-వైజయంతిమాల జంటగా నటిస్తున్నారు అరణ్యంలో అందంగా తిరుగుతున్న వైజయంతిమాల ఏనుగు ఘీంకార విని భయపడి రెట్టెక్కి కూర్చుంటుంది తీరా అపసగునుఎక్కి వచ్చింది కనుప్రేమించిన హీరోయే. రాజేంద్రకుమార్. భయంకాస్తా ప్రణయంలోకి మారి ఇరువురూ ఏకమగు పదలివేసి యుగళగీతాని పూర్తిచేశారు.

చందన్ కాపాల్నా

ఆర్జూ పిక్చర్స్ ఈస్టుమన్ కలర్ చిత్రం 'చందన్ కాపాల్నా' షూటింగ్ ఈ నెలలో ప్రారంభమైంది. తొలి షెడ్యూలుకో ఒక హోటల్ లాబీసెట్టు మీద దర్శకుడు, మెహమూద్ తొలి రోజున పాల్గొన్నారు. దర్శకుడు ఇస్మాయిల్ మెమన్. కళ సుధేందురాయ్; మీనాకుమారి ఇందులో ప్రధానపాత్ర పోషిస్తుంది. పాటలు సాహిర్, సంగీతం రోషన్.

అశోక్ కుమార్ రిటైర్మెంటు?

పద్మశ్రీ అశోక్‌కుమార్ చలనచిత్ర రంగం నుండి 1966 సంవత్సరాంతానికి నిష్క్రమించ నిర్ణయించుకున్నారు. దాదాపు 45 సంవత్సరాలుగా అశోక్ కుమార్ హిందీ చిత్రాలలో ప్రధాన పాత్రలు ధరిస్తూ వచ్చారు. చిత్రరంగములో నిర్వివాద వ్యక్తిగా గౌరవనీయ వ్యక్తిగా ఆయన మన్ననలందుకున్నారు. సంగీతం, నృత్యం, చిత్రలేఖనం ఆయన కాలక్షేపాలు. యిక ముందాయన కొత్త చిత్రాలలోనటించడానికి ఒప్పుకోరని ఇప్పుడు నటిస్తున్న చిత్రాలన్నీ 1966 సంవత్సరాంతానికి పూర్తవుతాయనీ అప్పటినుండి ఆయన వైదొలగుతారని తెలుస్తున్నది.

అలెగ్జాండర్ - చాణక్య

బొంబాయి ఫిలిం ప్రొడ్యూసర్స్ కోఆపరేటివ్ లిమిటెడ్ సంస్థవారు అంతర్జాతీయ లక్ష్యంతో అంతర్జాతీయ తారాగణంతో 70 ఎం. ఎం. చిత్రంగా నిర్మిస్తున్న "అలెగ్జాండర్ - చాణక్య"లో అలెగ్జాండర్ పాత్ర పోషణకుగాను జర్మన్ హీరో రాఫేల్ బొంబాయి వచ్చి షూటింగ్‌లోపాల్గొన్నాడు. శ్రీ పి. ఎల్. సంతోషి (ఇండియా), హిన్ క్రీడిఫ్ (జర్మనీ)లు సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్న ఈ అపూర్వ చారిత్రక చిత్రానికి కోటి రూపాయల వ్యయం అంచనా వేస్తున్నారు. ఇందులో ప్రదీప్ కుమార్ చంద్రగుప్తుడుగా, పద్మిని విషకన్యగా, సోరాబ్ మోడీ చాణక్యుడుగా, ఐ.ఎస్ జోహార్ అంబిరాజుగా, జాగిర్దార్ రాక్షస మంత్రిగా, ప్రఖ్యాత పోలిష్ సుందరి వీటాటిక్కి విక్టు హెలెన్ గా నటిస్తున్నారు. సంగీతం సి.రామచంద్ర

గాంపెరాలియా

కొన్నేళ్ళక్రితం జపాన్ చిత్రం 'బైసికిల్ థీఫ్' పేరు ప్రజలందరినోళ్ళల్లోనూ వానింది. ఇప్పుడా అనుభవం సింహళ చిత్రం స్వర్ణమయూర బహుమతి పాత్రమైన 'గాంపెరాలియా'కు లభించింది. సహజత్వాన్ని పోషించడంలో రెండు చిత్రాలూ అంతర్జాతీయ బహుమతుల నందుకొని ప్రజాహృదయాల్ని రంజింపజేయగలిగాయి. 'గాంపెరాలియా' హీరో జెమినీ ఫోన్సెకా ఈ చిత్రంలో ఉచితంగానే నటించాడు. సింహళంలో తయారవుతున్న 56 చిత్రాల్లో 15 చిత్రాలలో అతడే ప్రధాన పాత్రధారి. కెమెరామన్‌గా ఉటున్న ఫోన్సెకా 1957లో పూనాలో శ్రీ ఎస్. కె. ఓ. జా తీసిన సింహళ చిత్రం 'దివ్యయోగ'లో తొలిసారి హీరో అయ్యాడు. శ్రీసుఖదేవ్ ఆయనను హిందీ చిత్రంలో నటించడానికి కోరగా ఫోన్సెకా మొట్టమొదట ప్రత్రికల వారిని, స్నేహితులను అడిగిన ప్రశ్న ఇది - 'నేను వచ్చి హిందీ చిత్రాల్లో నటిస్తే బొంబాయి నటులు కోపగించుకోరు కదా?'.... 'ఎవ్వే, అలాటిదేమీ ఉండదు' అని అల్లరూ జవాబిచ్చారట. గాంపెరాలియాకు దర్శకత్వం వహించిన జేమ్స్ కిప్టర్ పీరెస్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
డ్రైయినేజ్ డివిజన్
రికార్డ్ టెండర్ నోటీసు

1. దిగువ నుదాహరించి పనులకు హైదరాబాద్ మున్సిపల్ కమీషనర్ పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పత్తర్‌గట్టి బ్రాంచీలో కోరబడిన పైకం డిపాజిట్ చేసి అట్టి దానిని చలాన్‌తోసహా నిర్ణీత ఫారములో మున్సిపల్ కార్పొరేషన్‌లో రిజిష్టరయి, అర్హులైన కంట్రాక్టర్లనుండి 24-2-1966 సా॥ 4-00 వరకు అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లు ఆరోజు సా॥ 4-30కు తెరువబడును.

2. టెండర్ ఫారములకు దరఖాస్తులు 22-2-1966 వరకు తీసుకోబడును. టెండర్ ఫారములు దిగువ సంతకం చేసిన వారి కార్యాలయం నుండి 17-2-66 నుండి 28-2-66 వరకు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పత్తర్‌గట్టి బ్రాంచీలో టెండర్ ఫారముల ఖరీదు చెల్లించి చలాన్ చూపి పొందవచ్చును.

3. ఏ కారణములు చూడక ఏ టెండరయిన లేక అన్ని టెండర్లు అంగీకరించుటకు లేక నిరాకరించుటకు స్థాయీ సంఘానికి హక్కుగలదు.

4. 3, 4 అంశములకు టెండర్ పంపుటకు "డి" తరగతి కంట్రాక్టర్లు అర్హులు కారు.

క్రమ సంఖ్య	పని పేరు	అంచనా పైకము రూపాయలలో	కోరబడిన పైకము 2½% రూపాయలలో	టెండర్ డాక్యుమెంట్ ఖరీదు రూపాయలలో	పూర్తి చేయవలసిన గడువు
1.	జిల్లా నెం. 12 లో హైదరాబాద్‌లో పోస్టల్ ఆడిట్స్ ఆఫీసు మరియు కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటి లిమిటెడ్‌కు కేటాయించిన లేఔట్ ప్లాన్‌లో ప్రతిపాదిత మైన ప్లాట్లకు ఎస్. బి.ఎస్. నెం బర్లు 427/5/2ఎ, 427/52/ఎ/1 మరియు 427/5/2ఎ/2లు వేయుట.	18,276/-	382/-	3/-	3 నెలలు
2.	పటేల్ మార్కెట్ వద్ద వాటర్ కూలర్ అండ్ 2 సీట్ల యూరినల్ కంటికి శానిటరీ ఫిట్టింగ్స్ తోసహా నిర్మాణం.	11,000/-	265/-	3/-	3 నెలలు
3.	కార్వాన్ సమీపమున వంచ్ భాయ్ అల్వాలో అత్తాపూర్ రోడ్ నుండి హైగూడ కసాయి దుకాణమువరకు ఎస్ డబ్ల్యు. డ్రెయిన్ నిర్మాణం.	20,600/-	515/-	3/-	3 నెలలు
4.	చార్మినారులో ఎస్. డబ్ల్యు. డ్రెయిన్ రిమోడలింగ్.	25,000/-	625/-	3/-	3 నెలలు
5.	నౌబత్‌పహాడ్‌లో శ్రీ కె రామేశ్వరావు ఇంటికి డ్రైనేజ్ సర్వీస్ వేయుట.	6,300/-	158/-	2/-	2 నెలలు
6.	అమీర్‌పేట ఎల్లారెడ్డిగూడలో ఇంటి నెం. 8-3-62 నుండి ఎలక్ట్రిక్ పోల్ నం. 382/26 వరకు ఎస్. డబ్ల్యు. డ్రెయిన్ నిర్మాణం.	14,750/-	369/-	3/-	3 నెలలు
7.	ఎల్లారెడ్డిగూడ, పోచమ్మ గుడి నమీపమున ఎస్. డబ్ల్యు. డ్రెయిన్ నిర్మాణం.	8,580/-	213/-	2/-	2 నెలలు

బి. వెంకటరత్నం
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ డ్రెయినేజ్ డివిజన్
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

లకిడీ-కా-పూల్
హైదరాబాద్ (ఆం. ప్ర)

గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్స్‌టైల్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ ఇండస్ట్రీస్, ముషీరాబాద్ రోడ్, హైదరాబాద్
(వాణిజ్య పరిశ్రమల శాఖ)

వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియపరచునదేమనగా పై శిక్షణాలయమున తయారుచేయబడిన క్రింద వుదహరించిన వస్తువులు తెలియపరచిన తారీకున మధ్యాహ్నము 2 గంటలనుంచి సాయంత్రము 5 గంటలవరకు పై శిక్షణాలయమునందు వేలము వేయబడును. వస్తువులను 16-2-66 మొదలు 20-2-66 వరకు పై కళాసమునందు మధ్యాహ్నము 2 గం. నుండి సా॥ 5 గం॥వరకు చూడవచ్చును.

వేలములో పాల్గొందలచినవారు ఎర్నెస్టుమనీ డిపాజిట్ రూ. 10/- ముందుగా దెల్లి చవలెను. ఉత్తీర్ణులైన పాటగాండ్రు పైకమును వెంటనే చెల్లించి సామానులు తీసుకోవలెను. ఒక వేళ వేలముపాట మిక్కిలి తక్కువగా వుండిన యెడల రెండవ పర్యాయము వేలము వేయుటకు ఆపి వారుకు హక్కుగలదు.

తేదీ	వస్తువులు
22-2-66-23-2-66	చేనేత దుప్పట్లు, పరదాలు, తువాళ్లు, చేతిరుమాళ్లు మొదలగునవి.
24-2-66	పేముకుర్చీలు, బుట్టలు, కాగితపు వస్తువులగు పైలు బోర్డులు మున్నగునవి
25-2-66	బరియన్లు, మేజోడులు, మట్టిపాత్రలు మొదలగునవి.
26-2-66	చర్మ వస్తువులు - తోలు సంచులు, పర్సులు మరియు జాకెట్లు
1-3-66	పాదరక్షలు, బెల్టులు.
2-3-66	అల్లికపని బట్టలు, దిండు గలీబులు వగైరా.
3-3-66- 5-3-66	అద్దకపని దుప్పట్లు, దీపాలు, మేజోపుడ్డలు పరదాలు మరియు కొయ్యబొమ్మ వస్తువులు వగైరా.

వాణిజ్య పరిశ్రమ శాఖాధికారి

---

22 వ సంయుక్త వారం

సమ్మిక పూర్, సాధన

నటించిన చిత్రం.

శరవణ ఫిలిమ్స్ (మద్రాసు) సమర్పించు:

"రాజ్ కుమార్"

ఈస్టుమన్ కలర్

నటీనటులు: పృథ్వీరాజ్, ప్రాణ్, ఓంప్రకాష్, రాజేంద్రనాథ్, బాబులు.

ప్రభాత్ - హైదరాబాద్ అజంతా - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-00, 6-15, 9-30.

పాదియా బొరంగాబాద్ మెజిస్టిక్ కార్ల్లా రమేష్ నిజామాబాద్

జాతీయ సైక్లింగు చాంపియన్ షిప్ పోటీలు

ఆంధ్రప్రదేశ్ జట్టువివరాలు

హైదరాబాదు, ఫిబ్ర 18

పాటియాలాలో ఈ నెల 26వ తేదీన ప్రారంభం కానున్న 21 వ జాతీయ సైక్లింగ్ చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ సైక్లింగ్ జట్టుకు విజయవాడ వాస్తవ్యుడు షేక్ బాబులు నాయకత్వం వహిస్తాడు.

పురుషుల జట్టులో ముంతాజ్ అహమద్ (నిజాం చక్కెర ఫ్యాక్టరీ), మహమ్మదు యూసుఫ్, పి. ఎస్. ఏ. పద్మారావు (రైల్వే రిక్రియేషన్ క్లబ్) పాల్గొంటారు.

మహిళల జట్టులో హైదరాబాదు వై.ఎం.సి.ఏ.కి చెందిన మలికా జమానీ, విజయవాడ నివాసిని భాగ్యలక్ష్మి వుంటారు.

పాలీబండ సైక్లింగ్ క్లబ్‌కు చెందిన డి. కృష్ణ జూనియర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తాడు.

శ్రీ కె రామస్వామి శిక్షకుడుగా, శ్రీ కె. కృష్ణ మేనేజరుగా వ్యవహరిస్తారు. అఖిల భారత సైక్లింగు సమాఖ్య సమావేశంలో రాష్ట్ర సైక్లింగు సమాఖ్య ప్రతినిధిగా శ్రీ రామస్వామి పాల్గొంటారు. ఈయన రాష్ట్ర సమాఖ్య కార్యదర్శి.

విస్తృత శిక్షణకయి 39 మల్లుల ఎన్నిక

షేరుసింగ్‌కు స్థానం

కొల్హాపూర్, ఫిబ్రవరి 18

కుస్తీపోటీలలో విస్తృత శిక్షణ యివ్వడానికిగాను పాటియాలాలో నిర్వహించబడిన శిక్షణా శిబిరంలో తర్ఫీదుపొందేనిమిత్తం 39 మంది మల్లులను ఎన్నిక చేశారు. వీరిలో 26 మందిని, యిటీవల జరిగిన జాతీయ కుస్తీ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన్న వారిలో నుంచి యెన్నుకున్నారు. ఈ శిక్షణా శిబిరం ఈనెల 24వ తేదీన ప్రారంభమై మూడు వారాలపాటు కొనసాగుతుంది.

ఈ సంవత్సరం ఏప్రిల్‌లో రష్యా, ఇరాన్ దేశాల మల్లులతో జరిగే పోటీలలో పాల్గొనడానికీ, మాంచెస్టర్‌లో జూన్‌లో జరుగబోయే ఒలింపిక్ పద్ధతిలో జరుగనున్న పంచ రెజ్లింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనడానికి కూడా ఈ 39 మందిలో నుంచే సభ్యులను ఎన్నికచేస్తారు. హెల్సింకీలో గ్రీకో- రోమన్ పద్ధతిలో జరుగగల రెజ్లింగ్ పోటీలలోకూడా ఈ సభ్యులే పాల్గొంటారు.

మాంచెస్టర్ నుంచి తిరిగి వస్తూ భారతీయ మల్లులు మార్గములో ఇజాయిల్‌లో కూడా కొన్ని ఎగ్జిబిషన్ పోటీలలో పాల్గొంటారు.

పశ్చిమ జర్మనీ, న్యూజిల్యాండ్‌లు కూడా భారతీయ మల్లులను ఆహ్వానించాయనీ, యితే ధనాభావం వల్ల ఈ పర్యటనలు జరుగక పోవచ్చునని భారత కుస్తీపోటీల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్ ఎస్. మతీతియా తెలియజేశారు.

విస్తృత శిక్షణార్థం ఎన్నిక చేయబడినమల్లులలో హైదరాబాదుకుచెందిన శ్రీ షేర్‌సింగ్ కూడా వున్నారు.

గోల్డుకప్ హాకీటోర్నమెంటు

బొంబాయి, ఫిబ్రవరి 18

ఇక్కడ నిన్న జరిగిన బొంబాయి గోల్డుకప్ హాకీటోర్నమెంటు మొదటి రౌండు మ్యాచులలో టాటాస్ జట్టు రుస్తమ్ గ్రిక్స్ జట్టును 2-0స్కోరుతో ఓడించగా కిర్కీ స్పోర్ట్స్ జట్టు ఓల్టాస్-ఓల్కార్ట్ జట్టును 4-2 స్కోరుతో ఓడించింది.

ఇ ఎం. ఇ. గెలుపు

బరోడ జరిగిన మరో తొలిరౌండు మ్యాచులో సికింద్రాబాదుకు చెందిన ఇ. ఎం. ఇ. జట్టు బొంబాయికి చెందిన లయన్స్ యూత్ సెంటర్ జట్టుపై గెలుపొందింది. స్కోరు: 2-0 ఆట ప్రారంభమయిన వెంటనే ఆర్. సింగ్ మొదటి గోల్ చేశాడు. రెండవ గోల్‌ను, విరామ సమయానంతరము అయిదు నిమిషాలకు, చౌహాన్ సాధించాడు.

చేరోళ మొదటి రౌండు ఆటలో మహీంద్రా అండ్ మహీంద్ర జట్టు పశ్చిమరైల్వే జట్టుతో 2 గోల్స్ తేడాతో ఓడిపోయింది. విశేషతలు మొత్తము 8 గోల్సు చేశారు.

రాష్ట్ర హాకీ చాంపియన్ షిప్ పోటీలు

హైదరాబాదు, ఫిబ్రవరి 18

లేగంపేట పోలీసు స్టేడియములో నిన్న జరిగిన రాష్ట్ర హాకీ చాంపియన్ షిప్ మొదటి రౌండు పోటీలో ఆర్మీ అరీ జట్టు సెంట్రల్ పోలీసు రైఫిల్స్ జట్టును 2-0 స్కోరుతో ఓడించింది.

మొదటిగోల్‌ను ఇన్ సైడ్ లెఫ్ట్ కుట్టప్ప కొట్టాడు. ఆట ఉత్తరార్ధములో పెనాల్టీ కార్నర్ ద్వారా రెండవ గోల్‌ను జీవన్‌సింగ్ సాధించాడు.

ప్రస్తుత విద్యార్థులపై పూర్వవిద్యార్థుల గెలుపు

హైదరాబాదు, ఫిబ్రవరి 18

నిజాం కళాశాల ప్లాటినం జూబిలీ ఉత్సవాల సందర్భంగా నిన్న ఇక్కడ ఈ కళాశాల మైదానంలో నిజాం కళాశాల పూర్వవిద్యార్థుల జట్టుకు ప్రస్తుత విద్యార్థుల జట్టుకు మధ్య జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో పూర్వ విద్యార్థులు ఒకేఒక గోల్‌తో విజయం పొందారు. ఈ జట్టుకు అడిషనల్ ఐ. జి. ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ సంఘ అధ్యక్షుడు శ్రీ శివకుమార్‌లాల్ నాయకత్వం వహించారు. ఒలంపిక్ ఆటగాడు హాకీమ్ చేసిన గోల్ వల్ల పూర్వ విద్యార్థులకు విజయం లభించింది.

హాకీఫుట్‌బాల్ టోర్నమెంటు

హైదరాబాదు, ఫిబ్రవరి 18

ఇక్కడ గోషామహాల్ పోలీసు స్టేడియంలో నిన్న జరిగిన హాకీ ఫుట్‌బాల్ టోర్నమెంటు క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో సికింద్రాబాదు బ్లూస్-రోడ్ టాన్స్‌పోర్టు జట్టును 3-2 స్కోరుతో ఓడించి సెమీఫైనల్స్‌కుచేరుకున్నారు. విశేషతలు సాధించిన గోల్సన్నీ ఆట పూర్వార్ధంలోనే జరిగాయి. లెఫ్ట్ సైడ్ రైట్ వరసింహా రెండు గోల్స్ చేయగా ఇన్ సైడ్ రైట్ సభాస్టియన్ ఒక గోల్ చేశాడు.

రోడ్డురవాణా జట్టు లెఫ్ట్ సైడ్ రైట్ అమర్‌నాథ్ ఆట రెండు భాగాలలో ఒక్కొక్కటి చొప్పున గోల్స్ కొట్టాడు.

700 లీటర్లదొంగసారా పట్టివేత

పోలీసు అధికారికి గాయాలు

హైదరాబాదు, ఫిబ్ర 18

ముషీరాబాద్ నుంచి కారులో దొంగసారా చేరవేస్తున్న ఏడుగురు సారా కాపుదార్లను ఇద్దరు పోలీసు అధికారులు వెంబడించి కారిపథకాన్ని వమ్ము చేశారు. దొంగసారా అయితే పట్టుబడి దిగాని వ్యక్తులు పారిపోయారు.

ఈదాడిలో ఈ దుండగులు అమెరికన్ గుండా పద్ధతులను అవలంబించినట్లు తెలియవచ్చింది.

దొంగ సారా చేరవేస్తున్న కారును మోటారుసైకిలుపై పోలీసు అధికారులు వెంబడిస్తుండగా, ఘాట్కేసర్ వద్ద కారును హఠాత్తుగా అడ్డము త్రిప్పి మోటారు సైకిలు దానికి గుద్దుకొని పడిపోయేలా చేశారు. ఒక పోలీసు అధికారికి స్వల్పగాయం తప్పింది. ఇప్పటికీ ఆయన అపస్మారక పరిస్థితిలోనే వున్నారు.

రెండవ పోలీసు అధికారికి కొద్దిగా గాయాలు తగిలాయి. కానీ ఈలోగానే దుండగులు తప్పించుకుపోయారు.

దుండగులకోసం వేట సాగుతుంది.

పొదుపు ఉద్యమములో నూతనపద్ధతి ప్రారంభం

సికింద్రాబాద్, ఫిబ్రవరి 18

జాతీయ పొదుపు ఉద్యమం పిల్లల గ్రూపులు నిన్నటి రోజున డా॥ విజయలక్ష్మి ప్రారంభం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి గ్రూపు ఏర్పడటం ఇదే ప్రథమం.

అధ్యక్షత వహించిన కార్మికమంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి మాట్లాడుతూ విస్తృత ప్రచారంద్వారా అవధికారసంస్థల తోడ్పాటుతో ఈ పొదుపుఉద్యమంలో ప్రతిఒక్కరూ చేరాలని ఉద్బోధించారు.

స్వయంపాలనా దినోత్సవం

దేవరకొండ, ఫిబ్ర 18

స్థానికజిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఈనెల 15 వ స్వపరిపాలన దినోత్సవము జరుపుకొన్నారు. శ్రీ కె. పాండురంగయ్య (11 వ త) హైస్కూలు హెడ్మాస్టరుగా, శ్రీ వి. శ్రీరాములు (11 వ త) మిడిల్ స్కూల్ హెడ్మాస్టర్‌గా, శ్రీ జి. మహాజి (11 వ త) జిల్లావిద్యాశాఖాధికారిగా, సర్వశ్రీ వి. సత్యయ్య, పి. విఠపతి, సత్యనారాయణ్ రెడ్డి, యం. రామకృష్ణారెడ్డి ఎస్. సత్యనారాయణ, ఇతరవిద్యార్థులు ఉపాధ్యాయులుగా పనులు నిర్వహించారు

విద్యాకమిటీ అధ్యక్షుడు శ్రీ యం. కొండల్ రావు విద్యార్థులకృషిని ప్రశంసించారు.



హైదరాబాద్-ఎ

శనివారం ఫిబ్రవరి 20

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి: 7-00 తె-వా, 7-15 సంకీర్తనం, 7-30 నాదస్వరం, 7-45 భజ్వాలీ: నాట్, 8-00 అం-వా, 8-15 విజయవాడవలె, 8-30 విజయవాడవలె

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-15 హైదరాబాద్ బి వలె, 12-30 కార్మికుల కార్యక్రమము పెట్టిపుట్టాలి ప్రసంగం ఐ.ఎల్. ఎస్. శాస్త్రి, 1-00 రేడియో కళాశాల అంతర్జాతీయ భూగర్భ వైజ్ఞానిక మహాసభ ప్రసంగము డా॥ ఎస్. బాలకృష్ణ, 1-30 స్వరకల్లరి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 సుగం సంగీత, 2-10 ఉ-వా, 2-20 చహల్ పహల్, 2-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 3-00 కన్నడ శ్రోతలకు, 3-15 మరాఠీ శ్రోతలకు, 3-30 బాలానందం.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 హైదరాబాదు బి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ బి వలె, 7-30 చిత్రసీమ, 7-45 ఇల్లు శాంతిచేశాడు నాటిక రచన: డి. మహీధర్ 8-00 హైదరాబాద్ బి వలె, 8-20 ప్రసంగము (ఉర్దూ), 8-30 రేడియో న్యూస్‌రీల్, 8-45 ఈ మానవుపాట, 8-50 విరామ సంగీతం, 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం మనక్షాల్ రంగరాజన్, 11-00అం-వా. 11-05 వాతావరణసూచన, పత్రికాసమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 11-45 ఎమ్. ఎల్. ప్రపుల్ల, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-01 కమలా కైలాసనాథన్, 2-10 ఆర్. హనుమంతరావు: లలిత సంగీతము, 2-30 పి. సోమేశ్వరరావు: వీణ, 3-30 (హైదరాబాద్ ఎవలె).

60.12 మీ (4990 కిలో సై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎవలె, 8-00 ఎమ్.ఎల్. ప్రపుల్ల, 8-45 హైదరాబాద్ ఎ వలె, 9-15 జానపద గేయాలు, 9-30 హైదరాబాద్ ఎవలె, 11-05 వాతావరణ సూచన, పత్రికాసమాప్తి, జనగణమన.

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

(వివిధభారతి కిలో)

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 వాద్య బృందం, 8-00 అం-వా, 8-15 ప్రాణి, 8-30 టి. ఆర్. సుబ్రహ్మణ్యం.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 రేడియో కళాశాల, 1-30 వార్తలు-వ్యాఖ్యలు, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 మనోమసీమ నాగార్జునుడు పరిశోధకం డా॥ బి.వి. కృష్ణారావు, 7-45 నాటిక, 8-00 కల్పలత-8-30 రేడియో న్యూస్‌రీల్, 8-45 లలిత సంగీతం, 8-55 టాపిక్ ఫర్ టుడే, 9-00 అం-వా, 9-15 ఫోకస్, 9-25 విరామ సంగీతము, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం, 11-05 వాతావరణ సూచన, పత్రికాసమాప్తి, జనగణమన.

చట్టధిక్కారానికి జరిమానాలు

సంగారెడ్డి, ఫిబ్ర 18

అక్రమవసర వస్తువుల చట్టం ధిక్కరించారనే నేరంపై నిద్దిపేటలో రాచప్ప, జహీరాబాదులో ఎల్లయ్య, సంగప్పగార్లపై ఒక్కొక్కరికి నూరు రూపాయలు జరిమానావిధిస్తూ స్థానిక మాజిస్ట్రేటు తీర్పునిచ్చారు.

పాకిస్తాన్ కేంద్ర శాసన సభ

ఢాకా, ఫిబ్ర 18

పాకిస్తాన్ కేంద్ర శాసనసభకు తూర్పు పాకిస్తాన్ నుండి ఎన్నకోబడవలసిన 75 స్థానాలకుగాను మూడు వందల మంది నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ ఎన్నికలు మార్చి నెల మూడవవారంలో జరుగుతాయి. పాకిస్తాన్ కేంద్ర శాసనసభకుగల మొత్తం స్థానాలు 160.

పశ్చిమబెంగాల్ బడ్జెటులో రు. 17 కోట్లమేరకు లోటు

కలకత్తా, ఫిబ్ర 18

ఆర్థికమంత్రి ఎస్. కె. ముఖర్జీ పశ్చిమబెంగాల్ శాసనసభలో నిన్న ప్రతిపాదించిన పశ్చిమబెంగాల్ 1965-66 సంవత్సరం బడ్జెట్ రూ 17.88 కోట్ల రెవెన్యూ లోటును చూపుతున్నది.

రెవెన్యూభాగానికి కాక ఇతరభాగాల 10.78 కోట్ల మిగులున్నది ఇది మరియు బడ్జెట్ ఓపెనింగ్ బ్యాలెన్స్ రు. 18 లక్షలు కలుపుకున్నా ఇంకా రు. 6.92 కోట్ల లోటు కన్పిస్తుంది. ఈ బడ్జెటులో కొత్తపన్నుల ప్రతిపాదనలేమీలేవు.

ఇంగ్లీషు కు పట్టంకట్టవద్దు

శాసన సభ్యుడు శ్రీ వందేమాతరం సూచన

హైదరాబాదు, ఫిబ్రవరి 18

ఆంధ్రప్రదేశ్ దక్షిణ, ఉత్తర ప్రాంతాల కూడలిలోవుంది కాబట్టి జాతీయైక్యత సాధనలో ఆంధ్ర సముచిత పాత్ర వహించాలని శాసన సభ్యుడు శ్రీ వందేమాతరం రామచంద్రరావు ముఖ్యమంత్రికి సూచించారు.

భాషాసమన్వయసమితి కన్వీనరుగా నున్న శ్రీ రామచంద్రరావు ఆవ్యాన ఒక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రిని కలుసుకొని భాషావివాదంలో రాజ్యాంగ చట్ట సవరణ కూడదని, తెలుగును రాష్ట్రంలో అధికార భాషగా ప్రకటించి, శీఘ్రంతో వ్యవహారాల్లో మాత్రం హిందీ వాడాలని సూచించారు.

నెహ్రూ హోమిల అమలుపేరుతో, ఇంగ్లీషుకు అన్ని రంగాల్లో పట్టంకట్టే విధానం సరికాదని చెప్పారు.

ఒక్కొక్క రోగికి ఒక్కొక్క వార్డు

లండన్, ఫిబ్రవరి 18

వెస్ట్, ఈస్టుగ్రిన్ స్టెడ్‌క్వీన్ విక్టోరియాహాస్పిటల్‌లో బర్న్స్‌యూనిట్ నిర్మాణం పూర్తికావస్తున్నది. యీ విభాగంలో ఒక్కొక్కరోగికి ఒక్కొక్క వార్డు ఉంటుంది. ప్రతిఒక్క వార్డుకూ సమకూర్చిన సౌకర్యాలు కలవి. ప్రపంచములో అత్యంత ఆధునిక సౌకర్యాలు ఉండే అస్పత్రి విభాగాలలో ఇదొకటి. వ్యాధులనుకలిగించే క్రిములేవీ వార్డులలోకి ప్రవేశించే వీలుండదు. బయటి నుంచి గాలి వార్డులలోకి ప్రవేశించే వీలుండదు. రెండు మార్గాలలో మాట్లాడే వీలు దే టెలిఫోన్‌లో రోగులను చూడడానికి వెళ్ళేవారు మాట్లాడాలి. ప్రత్యేక ఆహ్లాదనం ఉండే కిటికీలలో నుంచి రోగులను చూడాలి. నర్సులను పిలవడం వంటి వాటికి మైక్రోఫోన్లూ, ప్రత్యేక దీపాలూ ఉంటవి. రోగుల శరీర ఉష్ణోగ్రతలో మార్పులను నమోదుచేసే సుడానికి ఎలక్ట్రిక్ థర్మామీటర్లుంటవి.

"విక్రాంత భారతం"

హైదరాబాద్, ఫిబ్ర 18

శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయములో 20 వ తేదీ శనివారము సాయంత్రం 6 గంటలకు శ్రీ బొమ్మకంటి రామలింగశాస్త్రి రచించిన 'విక్రాంతభారతము' రూపశాలిష్కరణ జరుగుతుంది సభకు శ్రీ దేవులపల్లి రామానుజరావు అధ్యక్షత వహిస్తారు. డా॥ ఆర్యేంద్ర శర్మ కావ్యవిష్కరణము చేస్తారు శ్రీయుతులు వల్లూరి వేంకటేశ్వర్లు, హెచ్. ఎల్. ఎన్. శాస్త్రి, రెల్లమ రెడ్డి రంగాచార్యులు, శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి ఉపన్యసిస్తారు.

నేడు సా॥ 3-30 నుండి ప్రారంభం

రెమిసీ వారి:

ఘరానా

దర్శకత్వం: రామానంద్ సాగర్.

సంగీతం: రవి. లిరిక్స్: షకీల్.

తా: రాజేంద్రకుమార్, ఆసాఫ్ రే, రాజ్‌కుమార్, దేవిక అగ

మనోహర్ - సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

---

15 వ వారం!



దీపక్ - హైదరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

నేడే గొప్ప ప్రారంభం

జగత్ - సైదాబాద్, హై

విజయలక్ష్మి పిక్చర్స్

విజయసింహ

నిర్మాత సుందర్‌లాల్ నహతా- డూండీ.

తా: కాంతారావు, రాజశ్రీ, రాజబాబు, సత్యనారాయణ, బాలకృష్ణ, ఎల్. విజయలక్ష్మి, ఎస్. విజయలక్ష్మి.

రీగల్ హైదరాబాద్ ఆటలు: 3-30, 6-30, 9-30.

రాహత్ ముషీరాబాద్ ఆటలు: 2-45, 6-15, 9-30

జగత్ - సైదాబాద్, హై

ఆటలు: 2-45, 6-15, 9-30.

---

30 వ మహత్తర వారం!

రాజశ్రీ ప్రొడక్షన్స్:

* దోస్తి *

దర్శకత్వం: సత్యేన్ బోస్. సంగీతం: లక్ష్మీకాంత్ - ప్యారేలాల్.

తా॥ సుధీర్ కుమార్, సుశీల్ కుమార్, నానాపాల్సీకర్, లీలాచిట్నీస్, అభిరట్టాచార్య, లేఖ ఫరీద.

ప్యాలెస్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30.

శివ సంయుక్త వారం!

శ్రీ వాణీ ఫిలిమ్స్ వారి:

నాదీ ఆడజన్మే

నిర్మాత: ఎస్. వి. రంగారావు. సంగీతం: ఎస్. సుదర్శనమ్.

తా: ఎస్. టి. రామారావు, సావిత్రి, జమున, ఎస్. వి. రంగారావు, హరనాథ్, ఛాయాదేవి, రమణారెడ్డి

కమల్ - హైదరాబాద్ అంజలి - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 ఆటలు: 2-15, 6-00, 9-30

మరియు రామా-వరంగల్. నాగేశ్వర్ - కొత్తగూడెం.

—మూవీస్ (ప్రైవేట్) లిమిటెడ్ రిలీజ్.

---

14 వ దిగ్విజయ సంయుక్త వారం!

మాధవ వాడిక్షుడు

పాండవ వనవాసము

దర్శకత్వం: K. కామేశ్వరరావు. నిర్మాత: A. S. R. ఆంజనేయులు

సాగర్ - హైదరాబాద్ ప్యారడైజ్ - సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు:

ప్రెస్‌కౌన్సిల్ బిల్లు

ముఖ్యమైన మార్పులకు జాయింట్ కమిటీ సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 18

ప్రెస్‌కౌన్సిల్ యొక్క స్వతంత్ర ప్రతిపత్తి మరియు అధికారాల ఇనుమడించేదుకై పార్లమెంటు జాయింట్ కమిటీ ప్రెస్‌కౌన్సిల్ బిల్లులో కొన్ని మార్పులు సూచించింది.

ఈ జాయింట్ కమిటీ రిపోర్టు పార్లమెంటు ఉభయసభలకు నిన్న అందచేయబడింది. ఈ కమిటీ సూచించిన మార్పులలో ఒకటి దీనిలో ఏ వార్తా పత్రిక, గొలుసు వార్తాపత్రికలు లేక పత్రిక కూటమి ఒకరికన్నా ఎక్కువ ప్రతినిధినిలిగి ఉండరాదనేది. ప్రెస్‌కౌన్సిల్ మెంబర్ల నామినేషనప్పుడు ఈ అంశం దృష్టిలో పెట్టుకొనబడుతుంది. ఈ కౌన్సిల్ తుగల అభిశంసన అధికారాలగూర్చి గూడా జాయింట్ కమిటీ ప్రధానమైన మార్పును సూచించింది.

పెట్రోలుధర పెరుగుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18

పెట్రోలు, రిఫైన్డ్ డీసలుఆయిలు వాడకందారులు గ్యాలన్‌కు అయిదు నయాపైసలు అదనముగా ఖర్చు చేయాల్సివుంది.

లోకసభలో నిన్న ఆర్థిక మంత్రి కృష్ణమాచారి తిరుమతులపై పెంచిన కస్టమ్స్ పన్ను పెంపుదల ఫలితం ఇది. ఇతర దిగుమతివరుకుల ధరలుకూడ పెరుగుతాయి.

అధికార భాష సమస్యపై అల్లరులు

మితవాద అభివృద్ధి నిరోధక పార్టీలపై ప్రావదా విమర్శ

మాస్కో, ఫిబ్రవరి 18

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ వార్తా పత్రిక "ప్రావదా" భారత దేశంలో మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు భాషామతపాతిక ధోరణులరేకెత్తిస్తున్నాయని ప్రాంతీయ సంకుచిత త్వాన్ని పెంపొందిస్తున్నాయని ఇటీవల విమర్శించింది. దక్షిణభారతంలో హిందీపట్ల ప్రబలిన వ్యతిరేకతను ప్రస్తావిస్తూ ఈ పత్రిక ప్రతినిధి భారత దేశము నుండి పంపిన ఒక వ్యాసంలో భాషా వ్యతిరేక అల్లరులను ద్రావిడ మున్నేత్ర కజగం తదితర అభివృద్ధి నిరోధక శక్తులు రేపాయని కజగమ్ నాయకులు తమ స్వార్థ కోసం యీ విషమపరిస్థితిని వినియోగించుకొంటూ ప్రభుత్వంపై దాడిచేస్తున్నారని చెప్పారు. మిగతా మితవాద పార్టీలైన జనసంఘ్, స్వతంత్ర పార్టీలు ఈ అల్లరులను ప్రేరేపించడంలో ముఖ్య పాత్ర వహించాయని సూచించారు.

'ప్రావదా'లోని ఈ రిపోర్టులో ఈ అల్లరులు అతి విషమస్థితికి వచ్చాయని ప్రభుత్వం చివరికి సైనిక దళాలను మద్రాసు తదితర ప్రాంతాలలో పరిస్థితిని అదుపులోకి తేవడానికి తరలించవలసి వచ్చిందని పేర్కొనబడినది.

పాకిస్తాన్-ఇండొనీషియా సంప్రదింపులు

రావల్పిండి, ఫిబ్ర 18

నిన్నటిరోజున పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్‌ఖాన్, ఇండొనీషియా విదేశాంగ మంత్రి డా॥ సుబాంద్రియో ఒక గంటసేపు సమావేశం జరిపారు.

ఈ సమావేశ అనంతరం ఎట్టి ప్రకటన చేయలేదుకాని అన్ని రంగాలలో ముఖ్యంగా విదేశాంగ నీతి, వ్యాపారము, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, షిప్పింగ్, సాంస్కృతిక వ్యవహారాల గురించి పరస్పరం చర్చించుకొన్నారని తెలుస్తున్నది.

అనేక రంగాల్లో ఉభయదేశాల మధ్య సన్నిహిత్వాన్ని పెంపొందించేనిమిత్తం ఇండొనీషియా ప్రతినిధివర్గము పాకిస్తాన్ వచ్చింది.

సాంగ్లి సహకార చక్కెర ఫ్యాక్టరీ విస్తరణ

సాంగ్లి, ఫిబ్రవరి 18

సాంగ్లి వ్యవసాయదార్ల సహకార పంచదార ఫ్యాక్టరీ విస్తరణకుకేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దేశకును ఆశించేదిని ప్రస్తుత రోజువారీ 4 టెయ్యి టన్నులు, ఇది 28 వందల టన్నులకు పెంచబడుతుంది. ఫ్యాక్టరీ విస్తరణకు రు. 125 లక్షలు కాగలవు. ప్రస్తుతం రోజుకు 12 వందల నుండి 18 వందల బస్తాల పంచదార దీనిలో ఉత్పత్తి అవుతున్నది. ఈ ఉత్పత్తి 32 వందల బస్తాలకు పెరుగుతుంది.

నాలుగవ ప్రణాళికలో చిన్నకార్ల ప్రాజెక్టు ఖాయం

న్యూఢిల్లీ, ఫిబ్ర 18

చిన్నకార్లు తయారుచేసేప్రాజెక్టుకు నాలుగవ ప్రణాళికలో స్థానం వుందని అయితే అది ప్రభుత్వ రంగంలో వుంటుందా, ప్రయివేటు రంగంలో వుంటుందా అనేది మనతో చేతులు కలిపే విదేశీ సంస్థ నిర్ణయించే షరతులపై ఆధారపడి వుంటుందని పరిశ్రమలు, సరఫరాశాఖమంత్రి శ్రీ టి.ఎన్.సింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఈ ప్రాజెక్టు ప్రభుత్వరంగములోనే వుంటుందని ప్రభుత్వము ఇదివరకిచ్చిన "హామీ"ని భంగపరుస్తుందా అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్త ప్రశ్నించారు.

ఫ్రాన్సుతో సహా వాలుగయిదు దేశాలతో ఈ విషయములో సంప్రదింపులు ప్రారంభించాయని మంత్రి అన్నారు.

అగ్నిప్రమాదంవల్ల యజ్ఞశాల, వాటిక దగ్ధం

సీతామఢి (బీహార్), ఫిబ్రవరి 18

ప్రమాదవశాత్తు చెలరేగిన అగ్ని ఇక్కడికి దగ్గరిలో వున్న బాఘుయి గ్రామంలో ప్రపంచశాంతి కోసము జరుగుతున్న యజ్ఞానికోసం రాజ్యోద్యోగి కోసం రు.80 వేల ఖర్చుతో నిర్మించిన తాత్కాలిక కట్టడాలను ధ్వంసం చేసింది.

ఈఅగ్నిప్రమాదంలో జరిగిన తొక్కిడిలో చాలామందికి చిన్నపిల్లలతోసహా గాయాలు తగిలాయి. ఈ అగ్నిప్రమాదానికి కారణము ఇంకా తెలియరాలేదు. కట్టడాల్లో చాలా భాగము ముజఫర్‌పూర్ నుండి బయలుదేరిన ఫైర్ ఇంజనులు చేరకముందే బూడిద అయిపోయాయి.

ఎ.ఎల్.ఎస్.పి. వారి సుహాగన్ చిత్రంలో గురుదత్, మాలాసిన్హా

లామినేటెడ్ ప్రాడక్ట్సులో ప్రభుత్వ పెట్టుబడి

మంత్రి మండలి నిర్ణయాలు

హైద్రాబాదు, ఫిబ్ర 18

హైదరాబాదులోని లామినేటెడ్ ప్రాడక్ట్సు అనే పరిశ్రమలో పదిలక్షల రూపాయల మేరకు రైటు షేర్ల రూపములో ప్రభుత్వం పెట్టుబడి పెట్టవచ్చునని నిన్నటి రోజున జరిగిన మంత్రిమండలి సమావేశం నిర్ణయించింది.

విజ్ఞాన శాస్త్రవేత్తల నియామకం తోపాటు పది పదవుల ఏర్పాటును కూడ మంజూరు చేసింది. అఖిలభారత పూత మంచి వారిని తీసుకొంటారు.

తిరుపతి దేవస్థానంవారు ఢిల్లీలో నడుపుతున్న ఉన్నత కళాశాలలో భవనాల నిర్మాణ నిమిత్తము తొమ్మిదిలక్షల రూపాయల ఖర్చును కూడా మంత్రిమండలి అంగీకరించింది.

సహకార చక్కెర ఫ్యాక్టరీలకు 160 లక్షల రూపాయల మేరకు గ్యారంటీ నిలబడటానికి కూడా మంత్రిమండలి ఆమోదించింది.

ప్రాంతీయ రవాణా సర్వే పథకం

హైద్రాబాద్, ఫిబ్ర 18

వచ్చేపని-పదిహేనుసంవత్సరాలలో వ్యవసాయ, పారిశ్రామిక, ఇతరరంగాలలో ఆయాప్రాంతాలలోరానున్న అభివృద్ధినిదృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం వున్న, వివిధ రకాల రవాణా సౌకర్యాలు,అవసరాలను మదింపువేసే ఉద్దేశ్యంతో ఆంధ్రప్రదేశ్‌లో రవాణా సర్వే పథకాన్నొకదానిని ప్రభుత్వం చేపట్టింది. వివిధరకాల రవాణా పద్ధతుల సమగ్ర అభివృద్ధికై తగు ప్రణాళికలను రూపొందించడానికి యీపరిశీలన ప్రస్తుతం రవాణా, కళాశాల రాష్ట్రపోకల పద్ధతులు, ఎలాఉన్నాయి అవి ఎంతగా ఉన్నాయి అనే విషయాలను తెలుసుకోవడానికిగాను రాష్ట్రంలోని ముఖ్యమైన పట్టణాలకు,నగరాలకు సంబంధించిన ప్రాథమిక సర్వేలను నిర్వహించాలని ఉద్దేశించబడింది.అందువలన నల్గొండ,గుంటూరు ట్రాఫిక్ ఫోకల్ పాయింట్లవద్ద ప్రారంభం-గమ్యం సర్వేలు జరుగుతాయి.నల్గొండలో 25-2-65మ.12. గం. నుండి 1.3.65 మ.12. గం. లవరకు,గుంటూరులో 26-2.65నుండి 5.3.65 వరకూ యీ సర్వేలు జరుగుతాయి.

ఎవరికీ ఏవిధన ఇబ్బంది లేకుండా పద్ధతిమైన సమాచారాన్ని సొందడానికి వీలుగా మోటారు బండ్ల యజమానులు, జంతువులుబండ్ల యజమానులు, ఇతర విధాలైన రోడ్డు రవాణా యజమానులూ చెక్‌పోస్టులో ఉద్యోగవిధి నిర్వర్తించేఅధికారులకు తోడ్పడవలసిందిగా వారికి కోరడమవుతున్నది.

వివిధ వస్తువుల రవాణా విషయములో ప్రస్తుతంఉన్న రవాణా సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి, న్యూటుపాట్లు వున్నట్లయితే వాటిని సవరించడానికి ఉద్దేశించిన సలహాలు తక్షణస్వీకరించడం జరుగుతుంది. అటువంటి వాటిని చెక్‌పాయింట్లవద్దనే ఆన్ ధార్టుఅధికారి(ప్రాంతీయరవాణా సర్వే) ప్లానింగ్ శాఖకుగాని, జిల్లా కలెక్టరుకుగాని, వ్రాత పూర్వకంగా అందజేయవలసిఉంటుంది.

శ్రీ వై.డి.గుండేవియా

న్యూఢిల్లీ, ఫిబ్ర 18

శ్రీ కె.ఆర్. దామోదరన్ స్థానే రాష్ట్రపతి కార్యదర్శిగా వై.డి.గుండేవియా బాధ్యతలు స్వీకరించారు. శ్రీ దాల్మేగోవా లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమింపబడినారు.

అంబర్‌పేట హైస్కూలు వార్షికోత్సవం

హైద్రాబాద్, ఫిబ్రవరి 18

అంబర్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవము నగర విద్యాశాఖాధికారి శ్రీ సోమను దర అధ్యక్షతన యీనెల 17వ తేదీన జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ డి రామారావు పాఠశాల నివేదికను సమర్పించారు. తరువాత బహుమతులు పంపిణీ చేయబడినవి.

తరువాత వినోద కార్యక్రమములు పరుపబడినవి. అందు ముఖ్యముగా పేర్కొనబడతగినవి. "నెహ్రూ జీవితము" బుర్రకథ, "అల్లూరుసీతారామరాజు" అను నాటిక. ఈ నాటిక పాఠశాల సహాయ ఉపాధ్యాయుడు శ్రీ జి. వెంకటరెడ్డి దర్శకత్వమున అత్యంత ప్రతిభావంతంగా ప్రదర్శింపబడినది. సీతారామరాజుగా రమణయ్య 11వ తరగతి విద్యార్థి రామచంద్రి రావుగా వినోదబాబు 10వ తరగతి, విగ్రహంగా యస్. నీలారెడ్డి 9వ తరగతి, రుదిర్‌పర్దుగా పద్మారెడ్డి 11వ తరగతి చాలా సమర్థనీయముగా పాత్రపోషణచేశారు.

ఈ పాఠశాలలో ప్రస్తుతము 1000 మంది విద్యార్థులు ఉన్నారు. వీరి సంఖ్య దినదినం పెరగడంవల్ల భవన వసతి సౌకర్యం తగినంతలేదనీ, అధ్యాపకులు కూడా తగిన సంఖ్యలో లేరని తెలుస్తున్నది.

మెదక్ జిల్లాలో రోడ్ల నిర్మాణం

హైద్రాబాద్, ఫిబ్రవరి 18

మెదకుజిల్లాలో అనేక రహదారుల నిర్మాణ కార్యక్రమాన్ని మెదక్ జిల్లా పరిషత్తు వాల్గల స్టాండింగ్ కమిటీ ఆమోదించింది.

ఈ క్రింది రహదారులు ఆమోదించబడ్డాయి,

1. తోగిపేట నుంచి కాకూర్ మీదుగా నారాయణఖేడ్, 2. గడి పెద్దాపురం నుంచి బిజ్లిపూర్ మీదుగా మీర్పల, 3. మునిమనికమంచివల్లల్, కిష్టాపుర మీదుగా బర్లికల్‌కు, తొగిట నుంచి సూరంపల్లివరకు.

ఈ రహదారుల నిర్మాణానికి 3 లక్షల ముప్పదివేల రూపాయలు ఖర్చు అవుతుంది.

మెదక్ జిల్లాలో గజ్వేలి సిద్ధిపేట, దుబ్బాక, రామాయంపేట, తోగిపేట, పట్టంచేరు, మెదక్, నర్సాపురం, జహీరాబాదు పట్టాయతీమిత్రులకు రక్షిత నీటి సరఫరా పథకాల అమలు కోసం రు. 1,29,450 లు వ్యయాన్ని అదే కమిటీ మంజూరుచేసింది.

శ్రీ హనుమాన్ పాల సరఫరా సహకార సంఘం

నిజాయపల్లి, ఫిబ్ర 18

శ్రీ కె. రామచంద్రారెడ్డి అధ్యక్షతన నిజాయపల్లి గ్రామ శ్రీహనుమాన్ పాలసరఫరా సహకార సంఘ వార్షిక మహాసభ జరిగింది. కార్యదర్శి వార్షిక నివేదిక ఆదాయ వ్యయ అంచనా పట్టికలు ప్రవేశపెట్టారు.

ఈ దిగువ నూతన కార్యవర్గము ఏకగ్రీవముగా ఎన్నుకోబడింది

అధ్యక్షులు-కె. రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు-కె. మోహన రెడ్డి, కార్యదర్శి-ఎం. వాసుదేవు, కోశాధికారి-కె. జంగారెడ్డి, సభ్యులు-ఎం. నారాయణగుప్త, ఎల్ల వీరప్ప, వి. జంగయ్య.

ఆహార ధాన్యాల ఉత్పత్తిలో, పంపకంలో ప్రభుత్వం పాల్గొనాలి

—కామరాజ్

రాయపూర్, ఫిబ్ర 18

ఉత్పత్తిదారుల, వినియోగదారుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వము నేరుగా ఉత్పత్తిలో, పంపకంలో పాల్గొనటం అవసరమని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ అన్నారు.

చత్తీస్‌ఘర్ రైసుమిల్లర్ల సంఘం తృతీయ వార్షికసభను ప్రారంభిస్తూ ఇటు ఉత్పత్తిదారులకు, అటు వినియోగదారులకు న్యాయమైన ధర లభించేయటమే ఆహార సమస్యా పరిష్కారానికి ఒక మూలవిధానముగా వుండాలని శ్రీ కామరాజ్ చెప్పారు.

వ్యాపారస్తులు, మిల్లర్లు దేశభక్తిని ప్రదర్శించి ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞప్తిచేశారు. ....

వియత్‌నామ్‌లో యు.ఎస్. పాత్ర

యుద్ధాన్ని విస్తరింపదలవశం లేదని జాన్సన్ ప్రకటన

వాషింగ్‌టన్, ఫిబ్ర 18

వియత్‌నామ్‌లో యునైటెడ్ స్టేట్సు యుద్ధవిస్తరణను కోరడము లేదని స్వాతంత్ర్యాన్ని రక్షించదలుస్తున్నదని ప్రెసిడెంట్ జాన్సను తెలిపారు, దురాక్రమణదారుల చర్యల అణచడానికే దక్షిణ వియత్‌నామ్‌లో యు.ఎస్. చర్యలు పరిమితమైఉన్నాయని గూడా జాన్సన్ సూచించారు.

స్టేట్ బ్యాంక్ అడ్వాన్సు రేటు పెంపుదల

బొంబాయి, ఫిబ్ర 19

రిజర్వ్ బ్యాంకు, బ్యాంకు రేటు పెంచిన ఫలితంగా స్టేట్‌బ్యాంక్ కూడా తన అడ్వాన్సురేటును ఏడు శాతానికి పెంచుతూ ఒక ప్రకటనచేసింది. ఇది ఈరోజు నుంచే అమలులోకి వచ్చింది.

ఢిల్లీకి ఆఫ్గాన్ ప్రధాని రాక

న్యూఢిల్లీ, ఫిబ్ర 18

నేటిమధ్యాహ్నం ఆఫ్గాన్ ప్రధాని మహ్మద్ యూసఫ్ భారతదేశములో పదిరోజులు పర్యటించడానికి వచ్చారు. వీరితోటి ఆర్థికమంత్రి సయ్యదుజాసిం రిస్తియాగూడావచ్చారు వీరికి పాలం విమానాశ్రయంలో ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రి స్వాగతం చెప్పారు.

హిందీ ప్రాంతంపై ఇంగ్లీషు రుద్దకూడదని అనకూడదు

-:రాజాజీ

పొన్నేరి, ఫిబ్ర 18

హిందీ మాట్లాడే ప్రాంతాలపై ఇంగ్లీషుభాష రుద్దకూడదనే సలహాను తానుఅంగీకరించలేనని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి రాజగోపాలచారి ఆచార్య వినోబా భావేకు పంపిన ఒక సందేశంలో వెల్లడిచేశారు.

భూదాన నాయకులు వినోబా భావే చేసిన మూడు సూచనల్లో పై సూచన ఒకటి.

ట్రక్కు ప్రమాదంలో ఆరుగురి మృతి

గయ, ఫిబ్రవరి 18

ముగ్గురు స్త్రీలతో కలుపుకొని ఆరుగురు ఒక ట్రక్కు ప్రమాదంలో గయజిల్లాలోని భావేయగ్రామ సమీపములో గ్రాండు ట్రంకురోడ్డుపై మరణించారు. ఈ ప్రమాదంలో మరో ముప్పది మందికి గాయాలు తగిలాయి. గాయపడినవారు ఆస్పత్రిలో చేర్పబడినారు.

కార్యదర్శి కార్యాలయం,

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

తేది: 18-2-1965

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ 1965-66 సం. బడ్జెట్ అంచనాల గురించి స్థాయీసంఘ సిఫారసుల పరిశీలనకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశమును దారుసుఫా కార్పొరేషన్ హాలులో 19-2-65 శుక్రవారం ఉ॥ 11-00 గం. జరుపబడును.

కార్యదర్శి.

టెండరు నోటీసు

ఐస్‌క్రీమ్ మరియు సోడా లేమన్ వాటర్ బూత్ నడుపుటకై

నెహ్రూ జూలాజికల్ పార్కులో ఐస్‌క్రీమ్ మరియు సోడా లేమన్ వాటర్ బూత్ నడుపుటకై వేరువేరు సీలువేయబడిన టెండర్లు 28-2-65 తేది సా॥ 3 గంటలవరకు ఆహ్వానింపబడినవి. దీని కాలపరిమితి 1-3-65 నుండి ఒక్క సంవత్సరము వరకు ఉండును.

ఈ క్రిందనుతకముచేసిన ఆఫీసరుచేత పై తారీఖునాడే సాయంత్రం 4 గంటలకు పై ఆఫీసులో తెరువబడును. టెండర్లు పంపినవారు కాని లేక అనుమతి పత్రముపొందిన ప్రతినిధ్యులుగాని హాజరుకావచ్చును.

టెండరుతో పాల్గొనువారు ధరావతు రూ. 100/- వేలం పాడించు ఆఫీసరువద్ద ప్రతి టెండరుతోనే జమ చేయవలయును. ఇందులో అనుమతి పొందిన టెండరుదారులకు ధరావతు టెండర్లు డబ్బు చెల్లింపుతరువాత జమ చేయబడును.

టెండరుకు సంబంధించిన ఇతర విషయములన్ని పై ఆఫీసులో పని గంటల సమయములో తెలుసుకోవచ్చును.

సం/- (క్యూరేటరు)

ఎక్స్ ఆఫిషియో సెక్రటరీకొరకు

నెహ్రూ జూలాజికల్ పార్కు, హైద్రాబాద్

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండర్ నోటీసు

దిగువ సూచించిన వాటి సరఫరాకు సీల్డు టెండర్లు కోరబడుతున్నవి.

ఎంక్వయిరీ నెంబర్ తేది	కావలసినవి	టెండర్ ఖరీదు	టెండర్ ముగింపు తేది	దరఖాస్తు తీసుకొనుటకుఆఖరు తేది
ఎంక్వయిరీ 12/65 తేది: 27-1-65	ఎ.సి. ట్రాఫర్డు షీట్స్	రు. 15/-	1-4-65	18-3-65

ఎంక్వయిరీ ఫారములు, స్పెసిఫికేషన్లు ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయం పి.బి. నెం. 18 సికింద్రాబాద్ పి.ఓ. హైద్రాబాద్-4 (ఆం. ప్ర) లేక జనరల్ మేనేజర్, ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పి.ఓ. కొత్తగూడెం కాలరీస్‌నుండి పైన పేర్కొనబడి టెండర్ ఖరీదు వాపసు చెల్లించనట్టి పక్షాన్ని మనియార్డరుద్వారా చెల్లించి పొందవచ్చును. చెక్కులు తీసుకోబడవు.

అడిషనల్ జనరల్ మేనేజర్

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

కొత్తగూడెం కాలరీస్ పి.ఓ (ఆంధ్రప్రదేశ్)

Edited Printed and Published by N. Narotham Reddy, M. A. for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad - (A P)

వ్యక్తులద్వారా సమాజాన్ని ఆక్రమించుకొనే భిన్నభిన్న తత్వాల సంఘర్షణలను యౌవన సంరంభాలను రసమయంగా రూపించిన చిత్రం

4వ సంయుక్త వారం

జమ్‌ఖుద్ అలంకార్

ఏర్కడిపన్డు, హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-15, 9-30

2వ వారం శ్రీనివాస్— రంగల్.

అనుపమ చిత్రం

ఉయ్యాల జంపాల

నిర్మాత-దర్శకుడు తిలక్ సంగీతం: పెండ్యాల రచన: పినిశెట్టి, పాటలు: ఆరుద్ర, కొసరాజు

పూర్ణా రిలీజ్

తా: జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, చలం, కుటుంబరావు, ప్రభాకర్ రెడ్డి, మీనాకుమారి, వాసంతి.

అలంకార్ (సికింద్రాబాదు)లో స్త్రీలకు ప్రత్యేక ఏర్పాటు

నేడే బ్రహ్మాండమైన గొప్ప విడుదల

శ్రీ కన్నన్ పిక్చర్స్:

* దొంగబంగారం *

(తెలుగు)

తా॥ దేవిక, ఎం. జి. రామచంద్రన్, వీరప్ప, యం. ఆర్. రాధ, అశోకన్ మొ॥

దర్శకత్వం: వి. ఎన్. రెడ్డి సంగీతం: సత్యమ్

రాజేశ్వర్-సికింద్రాబాద్ రీగల్-హైద్రాబాద్

ఆటలు: 2-30, 6-30, 9-30